# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 06, జనవరి 2026 16 పేజీలు




సోమవారం ఉదయం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ దాదే




సోమవారం సాయంత్రం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు ముఖేష్ కుమార్ గౌడ్ సమీక్షంలో కాంగ్రెస్లో పార్టీలో చేరిన కార్పొరేటర్ దాదే అమృతమ్మ.




# ఖమ్మంలో.. రాజకీయ వేడి

## కార్పొరేటర్ల గెంతులతో కొత్త మంట!

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఖమ్మం రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నిన్నటివరకు ప్రశాంతంగా కనిపించిన నగరం, సోమవారం జరిగిన హఠాత్పరిణామాలతో రాజకీయ కేంద్రంగా మారింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంటున్న వేళ, బీఆర్ఎస్కు చెందిన కార్పొరేటర్ల కాంగ్రెస్ చేరికలు జిల్లాలో రాజకీయ ప్రకంపనలు రేపాయి.

**కేటీఆర్ పర్యటన ముందు రోజే కలకలం**

2వ పేజీలో...

- అజయ్ సమావేశం -అదే రోజు పార్టీ మార్పులు
- తుమ్మల వ్యూహమా..? టైమింగ్ యాదృచ్ఛికమా?
- బీఆర్ఎస్ శ్రేణుల్లో గుబులు
- కాంగ్రెస్‌లో చేరికల వెనుక లెక్కలు
- అజయ్ మాటల్లో ముందస్తు హెచ్చరిక
- కేటీఆర్ టూర్ తర్వాత మరో షాక్..?
- కార్పొరేషన్ ఎన్నికలకు ముందే సమరం




# ఇందిరమ్మ ఇల్లు.. @2లక్షలు

2వ పేజీలో...

- అంగట్లో ఇందిరమ్మ ఇళ్ల అమ్మకం
- గ్రామ శాఖ అధ్యక్షుడి ఈ లాకంలో విక్రయాలు
- మండలకేంద్రానికి కూతవేటు దూరములో ఘట అధికారులు
- మేలుకోకపోతే అర్హులకు తీవ్ర నష్టం

**చంద్రుగొండ, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు పక్కదారి పడుతుంది. సొంత పార్టీ వారే అంగట్లో ఇందిరమ్మ ఇళ్ళను బేరసారాలాడి యదేచ్ఛగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం గూడు లేని ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుండడంతో అక్రమార్కుల కన్ను ఇందిరమ్మ ఇండ్లపై పడింది. దీనికి తోడు సకాలంలో బిల్లులు కూడా పడుతుండడంతో అసలు జాబితాలో పేర్లు లేకపోయినా ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించి తమ పేరున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చేయించుకుంటున్నారు. దీంతో సొంత




2వ పేజీలో...

# సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**టెలీ కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త:** సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు , ఎంఈఓ లు , డీఈవో , డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు,

# ఖమ్మంలో రాజకీయ వేడి..

(మొదటి పేజీ తరువాయి..)

గత నెల 30న రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఓటర్ జాబితా సవరణ నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికలు తప్పవన్న చర్చ మొదలైంది. ఇదే సమయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్లు, రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ ముసాయిదాపై సమావేశాలు నిర్వహించారు. ఈ నేపథ్యమే ఖమ్మంలో రాజకీయ వేడి పెరగడానికి కారణమైంది.

ఇదే రోజు ఉదయం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన నివాసంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో అజయ్ ఉత్సాహభరితంగా మాట్లాడారు. "ఈ ఏడాది ఉద్యమ నామ సంవత్సరం" అంటూ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తన ఆరోగ్యంపై జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చుతూ, గతంతో పోలిస్తే మరింత ఉత్సాహంగా కనిపించారు.

కానీ, ఇదంతా ముగిసిన కొన్ని గంటల్లోనే రాజకీయ చిత్రపటం తలకిందులైంది. బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు మహిళా కార్పొరేటర్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇందులో ట్విస్ట్ ఏమిటంటే.. అజయ్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ అమృతమ్మ కూడా అదే రోజు సాయంత్రం కాంగ్రెస్‌లో చేరడం.

మిగిలిన కార్పొరేటర్లు సమావేశానికి హాజరుకాకుండానే హైదరాబాద్ చేరడం బీఆర్ఎస్ శ్రేణుల్లో కలకలం రేపింది. కేటీఆర్ పర్యటనకు ఒక్కరోజు ముందు ఈ చేరికలు జరగడం వెనుక తుమ్మల వ్యూహమేనని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కేటీఆర్‌ను, ఆయన ముఖ్య అనుచరుడు అజయ్‌ను మానసికంగా దెబ్బతీయాలన్న ఉద్దేశంతోనే టైమింగ్ ఎంచుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అయితే, ఈ పరిణామాలను అజయ్ ముందే ఊహించినట్టుగా ఆయన సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గత ఎన్నికల ముందు పార్టీ మారిన వారికి ఆశించిన పదవులు రాలేదని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన పరోక్షంగా హెచ్చరించిన తీరు, గోడమీద పిల్లిని ఉద్దేశించినట్లుగా ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇదిలా ఉండగా, కేటీఆర్ పర్యటన అనంతరం మరికొందరు కార్పొరేటర్లు సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారం మరోసారి రాజకీయ వేడి పెంచుతోంది. పర్యటన ముందు-తర్వాత జరుగుతున్న ఈ చేరికలు ఖమ్మంలో కార్పొరేషన్ ఎన్నికల హడావుడి ముందుగానే మొదలైందన్న సంకేతాలు ఇస్తున్నాయి.

మొత్తానికి, ఇటు అజయ్ కుమార్, అటు తుమ్మల నాగేశ్వరరావు వ్యూహాలతో ఖమ్మం రాజకీయ రంగం రానున్న రోజుల్లో మరింత ఉత్కంఠభరితంగా మారనుందన్నది రాజకీయ వర్గాల అంచనా.

# ఇందిరమ్మ ఇండ్లు @ రెండు లక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

### గ్రామ శాఖ అధ్యక్షుడి ఇలాకములో విక్రయాలు...

మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటిని రెండు లక్షలకు లబ్ధిదారుడు నుండి ఓ వ్యాపారి. అధికార పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇలాకములో కొనుగోలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. వివరాల్లోనికి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలం చండ్రుగొండ గ్రామపంచాయతీ అయ్యన్నపాలెం గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం పేదోడి సొంత ఇంటి కల నెరవేరే విధంగా, 5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇండ్లను పేదలకు మొదటి విడతలో అధికారులతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పగడ్బందీగా నిజమైన అర్హులనే గుర్తించి వారికే ఇళ్లను మంజూరు చేయగా మండలంలోని లబ్ధిదారులు నిర్మాణాలు చక చక పూర్తి చేసి జిల్లాలోనే కాకుండారాష్ట్రంలో ఎక్కువ శాతం ఏ జిల్లాలో లేని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలం పేరు రాష్ట్రంలో మారు మోగింది. దింతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా చండ్రుగొండ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ లు ప్రారంభించారు. సీఎం బహిరంగ సభ ప్రాంగణం ప్రక్క రోడ్ లోనే ఇందిరమ్మ ఇల్లు అమ్మడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసిన ఘటన మండలంలో అధికారులకు, ఇటు అధికార పార్టీ నాయకులకు పెను సవాలుగా మారింది.

### అంగట్లో ఇందిరమ్మ ఇళ్ల అమ్మకం...

మండల కేంద్రంలో చండ్రుగొండ మేజర్ గ్రామపంచాయతీ అధికార పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇలాకంలో ఇందిరమ్మ ఇల్లు అమ్మకంపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం... మండలంలోని ఇందిరమ్మ మొదట విడత లో ఇండ్లను అధికారులు పగడ్బందీగా నిజమైన అర్హులకే ఇళ్లను మంజూరు చేయగా దాదాపు అందరూ లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టు తున్నారు. కొందరు తమకు స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన ఐదు లక్షలకే. కొందరు కాంట్రాక్టర్ల ద్వారా ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టుకుంటున్నారు. ఇకపోతే మరి కొందరు అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకొని లక్ష నుండి రెండు లక్షలు వరకు ఆశ చూపి ఎవరికి అనుమానం రాకుండా డబ్బులు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లను కొనుగోలు చేసి కొన్నవారి ఇండ్లకు ఆనుకుని నిర్మాణాలు చేపట్టుకుంటున్నారు. అయనపాలెం గ్రామంలో కొనుగోలు చేసిన ఇందిరమ్మ ఇల్లు పై సమాచార రావడంతో గ్రామంలో చేపడుతున్న ఇంటిపై ఆరా తీయగా ఆసక్తికరమైన నిజాలు వెలుగులోనికి వచ్చాయి.

### మండలకేంద్రానికి కూతవేటు దూరములో ఘటన



రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే కొందరు డబ్బులు కోసం ఉన్న వారికే అమ్ముకోవడం బాధాకరమని ఆ రోడ్ లోనే పలువురు ప్రభాత వార్తతో అన్నారు. అయ్యన్నపాలెం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి వచ్చిన ఇందిరమ్మ ఇంటిని అదే గ్రామంలో సుమారు 300 మీటర్ల దూరంలో ఉన్న బి సి సామాజిక వర్గానికి చెందిన వ్యాపారి రెండు లక్షల రూపాయలకి కొనుగోలు చేసినట్లు గ్రామంలో కొందరు బహిరంగంగానే చర్చించు కుంటున్నట్లు సమాచారం. అదేవిధంగా తిప్పనపల్లి గ్రామపంచాయతీలో కూడా ఇందిరమ్మ ఇంటిని కొనుగోలు చేయడానికి ఓ వ్యక్తి బేర సారాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇకపోతే ఇందిరమ్మ ఇల్లు అమ్మిన లబ్బి దారుడు మాత్రం అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ఆ వ్యాపారి వద్దనుండి భూమి కొనుగోలు చేసినట్లుగా తప్పుడు డాక్యుమెంట్లు చూపుతూ కొనుగోలు చేసిన వ్యాపారికి సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆ ఇందిరమ్మ ఇల్లు స్లాప్ లెవెల్ కు నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు చెల్లించిన బిల్లులు ఎట్లా చెల్లించారో అనే ప్రశ్నకు వస్తే అధికారులకు కూడా తెలిసే చెల్లించార లేక తెలియక చెల్లించారో తెలియదు... కానీ సంబంధిత అధికారులు ఇప్పటికైనా లబ్ధిదారుని గట్టిగా నిలదీస్తే మాత్రం నిజాలు బయటకు రానున్నాయి. ఈ ఘటన మండలంలో ఏ మారుమూల గ్రామపంచాయతీలో జరిగినది అనుకుంటే పొరపాటు పడినట్లే సాక్షాత్తు మండల కేంద్రంలో... సంబంధిత కార్యాలయాల కు కూత వేటు దూరంలో ఈ ఘటన జరగడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### వసూళ్లకు పాల్పడుతున్న నాయకులు...

ఇదిలా ఉంటే ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అధికార పార్టీ నాయకుల అక్రమ వసూళ్లకు పాల్పడడంతో మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వారు తగిన మూల్యం మూటగట్టుకున్నారు. అనడానికి ఎలాంటి సందేహం లేదు మండలంలో 14 గ్రామపంచాయతీలు గాను మంగయ్య బంజర్. బెండలపాడు. గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడం, మిగిలిన 12 గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరగగా ఒకటి సిపిఐ, మూడు బిఆర్ఎస్ విజయాలు సాధించ గా అధికార పార్టీ కి ఒక్కటి రెండు పంచాయి తీలు తప్ప మిగిలిన అన్ని గ్రామపంచాయతీలు స్వల్ప ఓట్ల మెజారిటీతోనే విజయాలు సాధిం చడం చూస్తే అధికార పార్టీ కొందరి నాయకుల అక్రమ వసుళ్ళ ప్రవాహం పంచాయతీ ఎన్నికలపై చూపినట్లు ఉంది. అనటానికి ఉదాహరణ తుంగారం గ్రామపంచాయతీలో అధికార పార్టీ ముఖ్య నాయకుడు ఒకరు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో 40 వేల నుండి 50 వేల రూపాయల వరకు అక్రమ వసుల్ల కు పాల్పడడం వల్లనే అధికారం పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం అంటూ ఆ పార్టీ నాయకులు కొందరు చర్చించుకుంటున్నట్లు సమాచారం. అలాంటి వారిపై అశ్వారావుపేట ఎమ్మెల్యే దృష్టి సారించకపోతే వచ్చే నెలలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నాయకులు బహిరంగగానే వసూళ్లకు పాల్పడే అందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే మండలంలో రెండవ ఇందిరమ్మ ఇండ్ల సాంక్షన్ లిస్టులో ఉన్న లభ్యదారుల నుండి అడ్వాన్సులు కొందరు నాయకులు తీసుకున్నట్లు మండలంలో గుసగుసలు వినబడు చున్నాయి.

# సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ లేదా 'సీఎం కప్' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

## అన్ని బ్యాంకుల అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 5 ప్రభాతవార్త:**

ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమ వారం ఎస్పీ రోహిత్ రాజు సమావే శమయ్యారు. ముఖ్యంగా ఏటిఎంలలో జరుగు తున్న చోరీలు బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబం ధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకో వాలని సూచించారు.బ్యాంకుల లోపల , వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని,నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని సూచించారు. బ్యాం కులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎటిఎం లలో నగదు ను లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకో వాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పని చేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎటిఎం ల వద్ద సెక్యూరిటీ గార్డు లను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని తెలి పారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయా లని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రా లను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# ఏ పార్టీలకు కొమ్ముకాయని ప్రత్యేక పత్రిక “వార్త”

## - ఐటిసి యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్

**సారపాక ప్రభాతవార్త :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ పార్టీలకు కొమ్ముకాయిని ప్రత్యేక పత్రిక వార్త దినపత్రిక అని ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ అభివర్ణించారు. సోమవారం వార్తాపత్రికకు చెందిన నూతన క్యాలెండర్ ను ఐ టి సి పి ఎస్ పి డి లోని ఆయన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్యులకు అండగా.. ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్తాపత్రిక పని చేస్తుందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకుని వస్తూ వారి సమస్యల పరిష్కార దిశగా వార్తాపత్రిక అనునిత్యం కృషి చేస్తుందని కొనియాడారు. ఈ సంవత్సరం మరింత మెరుగ్గా పనిచేస్తూ వార్త పాత్రికేయులు ప్రజల మన్ననలు పొందాలని, వార్తాపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ టి సి పి ఎస్ పి డి జిఎం హెచ్ఆర్ శ్యామ్ కిరణ్,



టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ హాజరవ్వగా... వార్త పాత్రికేయులు అజ్మీరా వెంకన్న, గొడవర్తి రాంబాబు, సొల్లేటి శ్రీశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## అమెరికా దురాక్రమణపై భారత్ స్పందించాలి

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :** ఐక్యరాజ్యసమితి నిబంధనలను



ఉల్లంఘించి వెనిజులపై ఏకపక్షంగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షున్ని బందీగా చేసిన అమెరికా దురాక్రమరణ పై భారత్ స్పందించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెనిజులా పై జరుగుతున్న దాడికి నిరసనగా ప్లేకార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిక్షేపాలపై కన్నేసిన ట్రంపు మారక ద్రవ్యాల పేరుతో వెనుజులపై ఏకపక్షంగా దాడులు చేశారని ఆరోపించారు. ఐక్యరాజ్యసమితిలో సభ్యులుగా ఉన్న వెనుజులాపై అమెరికా దాడి చేస్తే ఐక్యరాజ్యసమితి ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణమని అన్నారు. గతంలో కూడా సామ్రాజ్యవాద పోకడతో అనేక చిన్న దేశాలపై అమెరికా దాడులకు తెగబడిందని అన్నారు. లాటిన్ అమెరికా దేశమైన వెనుజులపై ట్రంపు ఏకపక్షంగా దాడులు చేస్తుంటే భారత్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని మచ్చ అభిప్రాయపడ్డారు. వెనుజులా లాంటి దేశాలపై బాంబులతో దాడి చేస్తున్న ట్రంపు భారత్ కూడా మాటల దాడి చేస్తున్నారని అన్నారు. తాను చెప్పినట్టుగా రష్యా వద్ద చమురుకొనుకులు ఆపకపోతే భారతీ కూడా తగిన మూల్యం చెల్లించుకుంటుందని బెదిరిస్తున్నారంటే పరోక్షంగా భారత పై దాడి చేస్తానని హెచ్చరించటమేనని అన్నారు. అమెరికా ఏకపక్ష సామ్రాజవాద ధోరణిని ప్రపంచ దేశాలు ఐక్యంగా ఖండించాలని మచ్చ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సా రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి ౖ పట్టణ కమిటీ సభ్యులు చొక్కా మాధవరావు ఎస్ అజయ్ కుమార్ జ్యోతి జీవనజ్యోతి చెట్ల శ్రీనివాసరావు ఎస్డి ఫిరోజ్, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీను,వార్డు మెంబెర్ ఇర్ప అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## మావోలు అమర్చిన ఐఈడి పేలి గ్రామస్తుడికి తీవ్ర గాయాలు



**చర్ల ప్రభాతవార్త :** మావోయిస్టు అమర్చిన ఐ ఈ డి పేలి గ్రామస్తుడికి తీవ్ర గాయాలైన ఘటన చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్చొలి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే 15 సంవత్సరాలు గల పోటం రామ్ అనే వ్యక్తి లెంద్ర కొర్చొలి అడవి మార్గం గుండా వెళుతుండగా ప్రమాదవశాత్తు మావోయిస్టు అమర్చిన ఐ ఈ డి బాంబుపై కాలు మోపాడు. దీంతో తీవ్ర గాయాల పాలవ్వగా 222 సిఆర్పిఎఫ్ బెటాలియన్ పోలీసులు ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి భద్రత బలగాలు ఆ ప్రాంతంలో ముమ్మర శోధనలు, ఐఈ డి యాక్టివేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

## గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో



202627 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కుమారి ఎస్. హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ గత నెల 11వ తేదీనే ప్రారంభమైందని జనవరి 21 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష రుసుము రూ.100 ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు టీజీ సెట్.సి.జి.జి.జిఓవి.ఇన్ పరిశీలించాలని ప్రిన్సిపాల్ హేమలత కోరారు.

## క్లాసిక్ షరీఫ్ జన్మదిన సందర్భంగా అన్నదానం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల సహజ సౌందర్యాన్ని తన కెమెరాలో బంధించి, ప్రపంచానికి పరిచయం చేసిన అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్ గారి 53వ జయంతి సందర్భంగా ఆయన మిత్రులు భద్రాచలంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్లో అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో కొనసాగుతున్న “వీల్స్ ఆన్ ఫ్రీ మీల్స్” సేవా కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని వీరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వందలాది నిరుపేదలు, ప్రయాణికులు భోజనం స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మిత్రులు జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ నాయక్ భూక్యా, కొప్పుల మురళి మాట్లాడుతూతమ మిత్రుడు క్లాసిక్ షరీఫ్ అకాలమృతి చెందడం తమకు తీరని లోటుగా మారిందని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని




ఆవేదన వ్యక్తం చేశారు. షరీఫ్ జీవితం కళకే కాదు, మానవ సేవకూ అంకితమైందని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవలో ముందుండేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, క్లబ్ సభ్యులు భీమవరపు వెంకట్ రెడ్డి, బాలానర్స రెడ్డి, డా. కృష్ణ ప్రసాద్, జిందా, మమతా, సంతోష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 15 కేజీల గంజాయి పట్టివేత

**సారపాక, జనవరి 6, ప్రభాతవార్త:**

స్కూటీపై అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని బూర్గంపహాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సీలేరు వైపు నుండి జగ్గయ్యపేట వైపు స్కూటీపై 15 కేజీల సుమారు ₹ 7,65,000/ విలువగల గంజాయి తీసుకెళ్తున్న క్రమంలో సారపాక ప్రధాన కూడలిలో అక్రమంగా స్కూటీపై గంజాయి తరలిస్తూ పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో బైక్ అదుపుతప్పి పడిపోగా వెనకాల కూర్చున్న గూటి నాగరాజు అనే వ్యక్తి పారిపోయాడని స్కూటీ నడిపే వ్యక్తి జగ్గయ్యపేట మండలానికి చెందిన కన్నెగంటి ఈశ్వర్ గోపీనాథ్ నీ పట్టుకొని, విచారించగా వారిరువురూ స్కూటీపై సుమారు 15 కేజీల గంజాయి సుమారు 7 లక్షల 65 వేల రూపాయలు గంజాయిని జగ్గయ్యపేటకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడని ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పారిపోయిన వ్యక్తి ఆచూకీ కోసం గాలిస్తున్నామని అన్నారు.



## రోడ్డు భద్రత వారోత్సవాలపై విద్యార్థులకు అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవ అథారిటీ మరియు మండల న్యాయ



సేవా అథారిటీ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం జూనియర్ కళాశాల నందు రోడ్లు భద్రత వారోత్సవాలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనములు నడప రాదని, 18 సంవత్సరాలు నిండి ఉండాలని జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్లు దాటాలని, అలాగే మ్నధ్య సేవించి మాధవ ద్రవ్యాలు తీసుకొని నడపకూడదని, సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపకూడదనితెలియజేయడం జరిగింది.ట్రాన్స్పోర్ట్ వాహనాలు నడిపేవారు 25 సంవత్సరాలు నిండి ఉండాలని సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని వాహనాలు నడిపేవారు, క్రాసింగ్ ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రభుత్వాలు ఇచ్చు సూచనలు పాటించాలని ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల చేత రోడ్ల భద్రత గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దుమ్ముగూడెం మండలం పారా లీగల్ వాలంటీర్స్ పిలక వెంకటరమణారెడ్డి,కెరటాపు రమేష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు, కృష్ణ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సైదమ్మ తండ్రికి నివాళులర్పించిన బత్తు

**సారపాక, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలం సర్ఫ్



లోని టేకుల చెరువు సిపిఎం పార్టీ సర్పంచ్ సైదమ్మ తండ్రి దాసరి లింగయ్య సంస్మరణ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎంబి నర్సా రెడ్డి దాసరి లింగయ్య ఫోటోకి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పూలు వేసి జోహార్లు అర్పించారు.అనారోగ్యానికి గురై డిసెంబర్ 25న మరణించగా సోమవారం పెద్ద కర్మ కార్యక్రమాన్ని జరిపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం,గుంటక కృష్ణ, 8 వార్డు సభ్యులు సిపిఎం పార్టీ శాఖా కార్యదర్శి బోళ్ల శ్రీశైలం, శ్యామల అజయ్ కుమార్,కాక గౌరమ్మ, నిమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులను తనిఖీ చేసిన సీఐ శ్రీలక్ష్మి, ఎస్సై రవి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 5:**

మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి కొత్తగూడెం పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను తీసుకెళ్లేందుకు రాకపోకలు సాగిస్తున్న స్కూలు బస్సులను సోమవారం జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బస్సులతో పాటు బస్సు డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్ కు సంబంధించిన దృవపత్రాలను పరిశీలించారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే క్రమంలో బస్సు డ్రైవర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. బస్సులకు ఎమర్జెన్సీ ఎగ్జిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, డ్రైవర్ మద్యం



సేవించి డ్రైవింగ్ చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ అన్ని సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. స్కూల్ బస్సులను ఆకస్మికంగా తనిఖీలు చేయటం జరుగుతుందని తెలిపారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**- పెండింగ్లో ఉన్న ఆర్థిక బిల్లును వెంటనే విడుదల చేయాలి**

**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు**

**ఆళ్లపల్లి జనవరి 05 ప్రభాతవార్త:**

2024వ సంవత్సరంలో ఉద్యోగం చేసిన ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఉద్యోగుల పెన్సినరీ ప్రయోజనాల విడుదల కోసం నేడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో సోమవారం ఉపాధ్యాయులను ఉద్యోగులను ఉదయం ఇంటి వద్దనే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైనది కాదని ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్



జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఆర్థిక బిల్లును విడుదల చేయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలకు పిలుపునిచ్చిన ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని మేము ఖండిస్తున్నామని అన్నారు. వారిని వెంటనే పోలీస్ స్టేషన్ నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పలుమార్లు ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను సానుకూలంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించాలని తక్షణమే ఆర్థిక పెండింగ్లో ఉన్న బిల్లులను డిఏలను విడుదల చేయాలని వారి కోరారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమం

- ఎమ్మెల్యే పాయంను విమర్శించే స్థాయి రేగ కాంతారావుకి లేదు
- అక్రమాలు, అవినీతి ప్రోత్సహించింది మాజీ ఎమ్మెల్యే రేగా
- అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు..
- రేగ కాంతారావుపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమం చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేయడం సమంజసంగా లేదని మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల పై పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాక్షేత్రంలో భారీ మెజారిటీతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని ప్రజలు బ్రహ్మరథం పట్టి గెలిపించిన అభివృద్ధి ప్రదాత పాయం వెంకటేశ్వర్లని, నియోజకవర్గంలో బిటిపిఎస్, సీతారామ ప్రాజెక్టు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల వంటి వాటిని తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై అవాకులు చవాకులు పేలితే కాంగ్రెస్ శ్రేణులు తగిన గుణపాఠం చెప్తారని మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధికంగా సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం గెలిపించుకొని పినపాక నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి మరువలేనిదని అలాంటి వారిపై నిందలు వేసే ముందు గత చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని దుయ్యబట్టారు. ఎవరి పాలనలో పినపాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందో ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. దమ్ముంటే బహిరంగ చర్చ



పెడదాం ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో తేల్చుకుందాం రండి అని సవాల్ విసిరారు. అనంతరం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి మాట్లాడుతూ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి స్వలాభం కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరి కబ్జాలు, ఇసుక మాఫియా లాంటి నడిపించి భారీగా దోచుకున్న చరిత్ర రేగా కాంతారావు దని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కాదని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకొన్న సంగతి మర్చిపోయి తిరిగి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు మహిళా నేతలు చూస్తూ ఊరుకోరని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని ఉండాలని లేదంటే గుణపాఠం తప్పదు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండెవెంకన్న, సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజనప్రసాద్, జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా అందుబాటులో యూరియా

- వేసంగి సాగుకు క్లస్టర్ల వారిగా రైతులకు యూరియా పంపిణీ: ఏడి తాతారావు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** రైతులకు యూరియా అందుబాటులోనే ఉందనీ ఏడి తాతారావు



తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబంధించి యూరియా బస్తాలు మండల వ్యాప్తంగా క్లస్టర్ల వారీగా అందుబాటులో ఉన్నాయని యూరియా కొరత లేదని స్పష్టం చేశారు. రెండు నెలల కాలంలో 3869 బస్తాలు రైతులకు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రైవేట్ షాపులలో 1028 బస్తాలు రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేట్ షాపులలో 2600 బస్తాలు సరఫరా చేసామని అన్నారు. ప్రస్తుత వేసంగి పంటకు 2148 బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని సొసైటీ కార్యాలయం ముందు క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. భూమి ఏ ప్రాంతంలో ఉందో ఆ క్లస్టర్ పరిధిలోనే రైతులు యూరియా తీసుకోవాలని తెలిపారు. మండల వ్యాప్తంగా సారపాక, బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర రైతు వేదికల పరిధిలలో రైతులు ఆయా క్లస్టర్ల లోనే యూరియా తీసుకోవాలని సూచించారు. ఇరవెండి, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, మొరంపల్లి బంజర ,బూర్గంపహాడ్ సొసైటీ కార్యాలయాలలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయి రైతులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, బూర్గంపహాడ్ ఏఈఓ పవన్ ,సొసైటీ సిబ్బంది శ్రీకాంత్ ,మాజీ సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ఔదార్యం

- మృతుని కుటుంబానికి ఆపన్న హస్తం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** నిస్సాయక



కుటుంబానికి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం తరఫున ఆపన హస్తం అందించారు. వివరాలను కి వెళ్తే దుమ్ముగూడెం మండలం కాశినగరం వీఆర్ఏ రామచంద్రపురం గ్రామానికి చెందిన చిక్కం అర్జమ్మ ఆదివారం మృతిచెందగా దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 30 వేల నగదు సహాయాన్ని గిర్దవర్ కల్లూరు వెంకటేశ్వరరావు, గజ్జాల నరసింహారావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, అంజద్, గోపరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05:**

మణుగూరు మున్సిపాలిటీలో ని కమలాపురం గ్రామం శివారులో కోడి పందాల స్థావరం పై మణుగూరు సీఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో సోమవారం దాడి చేసి కోడి పందాలు ఆడే 5 గురు వ్యక్తులు అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 6600 నగదు, 2 సెల్ ఫోన్లు, 1 బైక్, కోడి, కోడి కత్తుల స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోబోం..

**- సిపిఎం రాష్ట్ర నాయకుడు అన్నవరపు కనకయ్య**

**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :**



ఎన్నో పోరాటాల ఫలితంగా పేదల కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి, క్రమంగా ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో కరువు రాక్షసి కోరల్లో చిక్కుకున్న ప్రజలు, వలసలు పోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎర్రజెండాల నాయకత్వాన సాగిన సుదీర్ఘ పోరాటాల ఫలితమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమని గుర్తుచేశారు. "తిండైనా పెట్టండి.. పనైనా చూపండి" అంటూ దేశ ప్రజలు నినదించి సాధించుకున్న ఈ చట్టం నేడు కోట్ల మంది పేదలకు అండగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి ఖిజి రామ్ జిఖి అని పేరు మారుస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. స్వాతంత్ర్య పోరాట యోధుడు మహాత్మా గాంధీ పేరును ప్రభుత్వ పథకాల నుంచి దశల వారీగా రూపుమాపే పనిలో కేంద్రం నిమగ్నమైందని విమర్శించారు. ఇలాగే కొనసాగితే దేశ ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే రోజు వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు ఊకంటి రవికుమార్, రావుజా, నిమ్మల మధు, అమల, ఆదినారాయణ, రామూర్తి, శ్రీరాములు, దేవేందర్, రాఘవయ్య, లక్షి ్మ నరసయ్య, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సావాలను జయప్రదం చేయండి

**- మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 5:** సీపీఐ పార్టీ వందేళ్ళ



ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముగింపు ఉత్సవాల విజయవంతం కోసం సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సారధ్యంలో ఈ నెల 3వ తేదీన చర్లలో ప్రారంభమైన ప్రచారజాత 7వ తేదీన జూలూరుపాడు చేరుకుంటుందని తెలిపారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సీపీఐ మాత్రమేనని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3 వేల గ్రామాల్లో దొరల ఆగడాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించి, భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన మహోత్తర చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని అన్నారు.18న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే బహిరంగ సభతో పాటు, 7వ తేదీన జూలూరుపాడుకు ప్రచారజాత చేరుకునే సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, ఎల్లంకి మధు, వెంకటేశ్వర్లు, వల్లమల్ల సామేలు, యాస రోశయ్య, రాము, చల్లగుండ్ల సతీష్, యలమద్ది సాయి కృష్ణ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వివరాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి...

### - పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో జీఎం సమీక్ష



కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త: సింగరేణి ప్రధాన కార్యాలయం జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో పెండింగ్ లో ఉన్న కారుణ్యనియామకాల గురించి, కారుణ్య నియామకం ద్వారా తమ వారసులకు ఉద్యోగాలు ఇచ్చిన మాజీ ఉద్యోగుల వివరాలను ఈపిఆర్ నందు నమోదు చేసే ప్రక్రియ, క్వార్టర్స్ యొక్క స్థితిగతులు, నెలవారి క్వార్టర్ల కౌన్సెలింగ్ విధానం, గ్రాట్యుటీకి సంబంధించిన విషయాల గురించి సమీక్షి ంచి, కారుణ్య నియమకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను కూడా వేగవంతం చేయాలని నెలవారిగా కారుణ్య నియమకాలు, క్వార్టర్ కౌన్సిలింగ్, గ్రాట్యుటీ కి సంబందించిన నివేదికలను సకాలంలో పంపించాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధముగా ఇప్పటివరకు సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ లకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని సింగరేణి మాజీ ఉద్యోగులు వెంటనే అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం కే.సునీల్ కుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## కేకే ఇన్ ఫ్రా డైరీ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన నయీమ్ ఖురేషి



కొత్తగూడెం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త: ఖమ్మం కు చెందిన ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత,సామాజిక సేవకులు డాక్టర్ షేక్ ఖలీల్, డాక్టర్ షేక్ ఖాదర్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, కేకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు చెందిన షేక్ ఖాదర్, వసీమ్ తదితరులు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ వహాబ్, జమీల్, ఉర్దూ ఘర్ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్, జహీర్,ఆపిల్ డైగ్నోస్టిక్ సలీం, బాబుజని ఖాన్, జమాల్, అమీర్ ఖాద్రి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నయీమ్ ఖురేషి తో పాటు లోవక్తలు మాట్లాడుతూ... కే కే ఇన్ఫ్రాస్ట్రక్చర్ దినదినాభివృద్ధి చెందాలని కోరారు.మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## నేడు రేపు బయోచార్పై ఉచిత శిక్షణ...

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త: జిల్లాలోని రైతులకు ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరశురాం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో బయోచార్పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడనుందని, మంగళవారం ఉదయం 9:30 గంటలకు హెచ్ఎమ్టీసీ గరిమెల్లపాడులో, బుధవారం ఉదయం 9:30 గంటలకు అగ్రికల్చర్ కాలేజ్, అశ్వరావుపేటలో శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ శిక్షణలో బయోచార్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు, మట్టిసారాన్ని పెంపొందించడంలో బయోచార్ పాత్ర, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం, పంట దిగుబడులు పెంచడం వంటి అంశాలపై రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వనున్నారు. బయోచార్ వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో

## కాంగ్రెస్ జెండా ఎగరెయ్యాలి

### - ఎంపీ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో బారీ చేరికలు



కొత్తగూడెం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త: కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా ఎగురవేయాలని ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కోరారు. సోమవారం కొత్తగూడెంలోని 14వ, 19వ, 30వ, 29వ, 55వ, 56వ, 58వ, 59వ డివిజన్ల లోని వివిధ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా ఎంపీ సమక్షంలో రామవరంలోని 15వ డివిజన్ లో యువనాయకుడు రావుల సాయి కాగ్రెస్ పార్టీలో చేరారు. సాయికి ఎంపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, నిస్వార్ధంగా సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందేలా శ్రమించాలన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తప్పక గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కొత్తగూడెం వ్యాప్తంగా అన్ని డివిజన్లో సన్నాక సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్తలను దిశా నిర్దేశం చేయాలని నాయకులను కోరారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధించడంలో కార్యకర్తలు, నాయకులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. అదే జోషతో రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ వశం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగసీతారాములు, జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, ఆళ్ళ మురళి, నాయకులు రజాక్, మండే వీరహనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాను సందర్శించిన రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ



రుద్రంపూర్, జనవరి 5 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా నందు రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎ. వెంకట రాజశేఖర్, డాక్టర్ సరిత సజ్జ, దినేష్ కుమార్ భరద్రాజ్ అండర్గ్రౌండ్ (యూజీ) బొగ్గు గనికి మంజూరైన పర్యావరణ అనుమతుల అమలును పరిశీలించుటకు కమిటీ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఎస్ఈఏసి బృందంకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం వారు పద్మావతి ఖని మేనేజర్ కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించిన మ్యాప్లను పరిశీలించారు. పద్మావతి ఖని మేనేజర్ బొగ్గు ఉత్పత్తి, రవాణాను వివరాలను వివరించడం జరిగింది. అనంతరం వారు అండర్ గ్రౌండ్ నందు బొగ్గు ఉత్పత్తి చేయు పని ప్రదేశాలను సందర్శించడం జరిగింది ఆ తర్వాత పద్మావతి ఖని నందు ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనంతరం వారు వీకే కోల్ మైన్ సమీపంలోని ఎకో పార్క్ ను సందర్శించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) బి. సైదులు, రాష్ట్ర స్థాయి నిపుణుల అప్రైజల్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎ. వెంకట రాజశేఖర్, డాక్టర్ సరిత సజ్జ, దినేష్ కుమార్ భరద్రాజ్, ఎస్ఓటు జిఎం జీ.వి. కోటిరెడ్డి, సిహెచ్. అజాయే, పీసీబీ (స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు), ప్రాజెక్ట్ ఆఫీసర్ వీకే కోల్ మైన్స్ ఎం.వి. నరసింహారావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ డాక్టర్ ఎం.వి.ఎన్ శ్యామ్ ప్రసాద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## గ్యాస్ సబ్సిడీ రాని వారికి సువర్ణ అవకాశం

### - ములకలపల్లి ఎంపీడీఓ

ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిప్రజాపాలనఖి కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ గ్యాస్ సబ్సిడీ అందని లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు, ములకలపల్లి మండలంలోని లబ్ధిదారుల డేటాను అప్డేట్ చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని పలువురు లబ్ధిదారులకు సాంకేతిక కారణాల వల్ల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి కాలేదని, దీనివల్ల సబ్సిడీ నిలిచిపోయిందని అధికారులు గుర్తించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, అర్హులందరికీ సబ్సిడీ అందేలా చూడాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.సబ్సిడీ రాని లబ్ధిదారులు ఈ క్రింది పత్రాల జిరాక్స్ సెట్లను వెంట తెచ్చుకోవాలని సూచించారు.ప్రజాపాలన దరఖాస్తు కాపీ ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ పుస్తకం, రేషన్ కార్డు ఈ అవకాశాన్ని మండలంలోని అర్హులైన లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని, తద్వారా తమ గ్యాస్ సబ్సిడీ సమస్యను పరిష్కరించుకోవచ్చని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు

## ఫిర్యాదులకై 1912 టోల్ ఫ్రీ సేవలు

### - ప్రజలకు 24 గంటలు అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్

### - కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మహెందర్

కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త: టిజిఎన్పిడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ తెలిపారు. కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని, 16 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులకు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి టోల్ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ఫ్రీ నంబర్ 1912 అని తెలిపారు. ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్ఫ్రీ నంబర్ ను తీసుకువెళ్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న, ఫ్యూజ్ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల కోసం టోల్ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు. ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి, నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుంది, అలాగే ఫిర్యాదు దారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలుపుతారు. అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. 1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమీక్ష చేయడం వలన త్వరిత గతిన పరిష్కారం అవుతాయని వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు. ఇప్పటి వరకు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో 1912 ద్వారా 2777 సమస్యలు పరిష్కరించమని ఈ సందర్భంగా వివరించారు. విద్యుత్ అధికారుల ప్రజా బాట, పల్లె బాట, పొలం బాట: పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1250 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు. 1392 వంగిన స్తంభాలను సరిచేశామని, 1652 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 1707 మధ్య స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని వివరించారు.

## సిపిఐ పోరాటాలు చిరస్మరణీయం...

**- జనవరి 18న బహిరంగ సభకు వేలాదిగా తరలించాలి..**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ము**



**చింతకాని ప్రభాతవార్త జనవరి 5:**

ప్రజాల పక్షాన సిపిఐ చేసిన పోరాటాలు ,త్యాగాలు చిరస్మరణయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.సిపిఐ శత వసంతాల ముగింపు సభ జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా సోమవారం చింతకాని మండలం చేరుకుంది. నాగులవంచ నుంచి ప్రారంభమైన జాతా పాతర్లపాడు, ప్రొద్దుటూరు, నాగిలిగొండ, కోమట్లగూడెం, నేరడ, కొదుమూరు, బస్వాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభల్లో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యునిజం అజేయమని..మరో వందేళ్ల ప్రజల హృదయంలో కమ్యునిజం నిలిచి ఉంటుందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు.సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలతో పాటు రైతులు, యువజనులు మహిళ, విధ్యార్ధి, వ్యవసాయ కార్మిక సమస్యలపై చారిత్రక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాం సువర్ణాక్షర లికితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజం పై తీవ్ర ప్రభావం చూపిందని, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి జనజీవితంలో గొప్ప మార్పు తెచ్చిందన్నారు. వందేళ్ల సుధీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 18న సాయంత్రం నాలుగు గంటలకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాదిమందితో బహిరంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షి ణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు చింతకాని మండల వ్యాప్తంగా పలు రకాలుగా ప్రచారం నిర్వహించి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రతి గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు , సీతామహాలక్షి మ్మ ,ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్ రావు, చిన్న మండవ సర్పంచ్ పర్చా రామచంద్రరావు, నాగిలిగొండ సర్పంచ్ ఏపూరి పద్మ, నేరేడ సర్పంచ్ దూసరి నేతాజీ, బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు, సిపిఐ నాయకులు తాళ్లూరి యాదగిరి , సింగారపు సత్యనారాయణ,కొల్లి రవి, నారపోగు హేమ నాగార్జున, పదిమల వెంకట నరసయ్య,తుపాకులు లక్షీ మ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పెన్షన్స్ సంఘ నాయకుల హౌస్ అరెస్ట్...

**చింతకాని ప్రభాతవార్త జనవరి 5:**

జిల్లా పెన్షన్స్ సంఘ నాయకులను పోలీసులు ఆదివారం అర్ధరాత్రి అరెస్టు చేశారు మండలపరిధిలోనినాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటిశాంతయ్యను,పాతర్లపాడు గ్రామానికి చెందినరిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కంచుమర్తి పుల్లయ్యను వారి ఇళ్ల వద్ద నిద్రలోనే హౌస్ అరెస్టు చేసినారు. జిల్లా పెన్షనర్ సంఘ బాధ్యులైన వారిద్దరిని సోమవారం హైదరాబాదులో జరిగే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు వారిని అరెస్టు చేయడం జరిగింది.. చింతకాని ఎస్సై వీరేంద్ర నాయకత్వంలో చింతకాని పోలీసులుఅరెస్టు చేసినారు. వీరి అరెస్టు పట్ల రాష్ట్ర పెన్షనర్ సంఘం కన్వీనర్ కోహెద్ చంద్రమోళి, కో కన్వీనర్ జయరాం, జిల్లా కన్వీనర్ మారుతి రామారావు, పి. ఆర్. టి. యు, యు.టి.ఎఫ్, ఏ.పీ.టీఎఫ్ సంఘాలు, జిల్లా పెన్షనర్ సంఘాలు ఖండించాయి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా 39 సంవత్సరాలు కష్టపడి పని చేసినారని ,వారు దాచుకున్నటువంటి గ్రాటివిటీ, కమిటీ షన్, జిపిఎఫ్ ,ఈ ఎల్ ఎన్కాష్



మెంట్ వంటివి ఇవ్వకుండా, దాదాపుగా రిటైర్మెంట్ 24 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు వివరించారు. రిటైర్మెంట్ అయిన మరుసటి రోజునే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 24 నెలలు గడిచిన ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. 63 సంవత్సరాల వయసులో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే పోలీసుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడకక్కడ అరెస్టు చేయటం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు .ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఏకకాలంలో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ముదిగొండ ప్రభాతవార్త:**



ప్రభుత్వ జూనియర్ కళాశాల ముదిగొండలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన, జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సహకారంతో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిగొండ ఎస్సై అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనవసరమైన మెసేజ్‌లు, వాట్సాప్ లింకులు, ఫేస్‌బుక్ అభ్యర్థనలకు స్పందించవద్దని హెచ్చరించారు. అటువంటి వాటికి స్పందిస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మోసం చేసిన సందర్భంలో వెంటనే పోలీసులను సంప్రదించి గంటలోపు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇంటర్మీడియట్ కౌమార దశలో ఉన్న విద్యార్థులు మరింత జాగ్రత్తగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఇష్టంతో కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆమోస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మోదుగు వెంకటేశ్వర్లు, స్టూడెంట్ కౌన్సిలర్లు ఆమోస్, ఉష, లెక్చరర్లు శ్రీనివాస్, శంకర్, రమణ, సతీష్ రెడ్డి, దుర్గ, శ్రీవాణి, కానిస్టేబుల్ లక్ష్మణ్, బోధనతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు నిబంధనలు పాటించాలి...

**- జిల్లాలీగల్ మెట్రాలజీ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్**

**- బంకులో ఉన్న నాలుగు పంపుల్లో ఒక దానిని సీజ్...**

**ప్రభాతవార్త, ఏర్రుపాలెం, జనవరి 5:**



పెట్రోలు బంకుల్ లు నిబంధనలు పాటించాలని వినియోగదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి బి ప్రవీణ్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలోని హిందుస్థాన్ పెట్రోలియం బంక్ లో కొలతలు పాటించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు ఆయన బంకును సోమవారం పరిశీలించారు. వినియోగదాన్ని ఫిర్యాదుతో శనివారం మధిర సివిల్ సప్లై డిటి ప్రసన్న ఎర్రుపాలెం వచ్చి బంకును పరిశీలించి తరువాత సోమవారం జిల్లా మెటరాలజీ అధికారి ప్రవీణ్ కుమార్ వచ్చి పరిశీలిస్తారని అప్పటివరకు బంకులో పెట్రోల్ అమ్మ కాల్ చేయవద్దని చెప్పి వెళ్లారు. ఆ ఫిర్యాదు పై సోమవారం జిల్లా మెటరాలజీ అధికారి ప్రవీణ్ కుమార్ వచ్చి బంకులు రికార్డులను పరిశీలించారు. కొలతలలో తేడా ఉన్న ఒక పంపును టెక్నికల్ సిబ్బంది వచ్చి సరి చేసేవరకు ఆ పంపుకు సీల్ వేశారు. ఈ సందర్భంగా ఆయన బంకులో పనిచేసే సిబ్బందితో మాట్లాడుతూ వాహనదారుల పట్ల మర్యాదపూర్వకంగా మలుచుకోవాలని,పెట్రోల్ కొలతల్లో హెచ్చు తగ్గులు లేకుండా చూసుకొని ప్రజలకు మంచి సర్వీస్ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న,రెవెన్యూ సిబ్బంది, హెచ్పి జిల్లా సేల్స్ ఆఫీసర్ సమ్మయ్య ఉన్నారు.




## త్యాగాలపై చరిత్రపై నిర్మితమైనది సిపిఐ

**- సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయండి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి**



**బోనకల్, ప్రభాతవార్త :** భారతదేశ గడ్డపై మహోజ్వల పోరాటాల, త్యాగాల చరిత్ర నిర్మితమైనది సిపిఐ అనిఆ పార్టీ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి అన్నారు. సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జాతా మోటమర్రి, కలకోట, రాయన్నపేట, ఆళ్లపాడు, బోనకల్, ముష్టికుంట్ల గ్రామాల మీదుగా జాతా కొనసాగింది. ఆయా గ్రామాల సిపిఐ శ్రేణులు జాతా నాయకులకు, ప్రతినిధులను ఘనస్వాగతం పలికారు. ముందుగా మోటమర్రిలో జాతాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబరు 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించదన్నారు. మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాల పునాదులపై ఆవిర్భవించి నేటికి పోరాడుతుందన్నారు. భారత దేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీది ప్రముఖ పాత్ర అని పేర్కొన్నారు. దోపిడికి పాల్పడుతున్న వర్గాలకు వ్యతిరేకంగా మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. వేలాది మంది అమరుల త్యాగాలతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. అనాటి నుండి నేటి వరకు ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాటాలు సాగిస్తోందన్నారు. ఆ ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ చరిత్రను కార్యకర్తలు వాడ వాడలా వివరించాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో శత వసంత ఉత్సవ ముగింపు సభను 5 లక్షల మందితో నిర్వహిస్తుమన్నారు. ప్రపంచ దేశాల నుంచి కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహరావు మాట్లాడుతూ దేశంలో భూసంస్కరణలు, కార్మిక హక్కులు అనేక సంక్షేమ పథకాలు కమ్యూనిస్టు పోరాటాల ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. పేదలు, దళితులు, మైనార్టీలు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రజల హక్కుల సాధన కోసం సిపిఐ నిరంత పోరాటాలు చేస్తోందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికి పూర్తిగా అమలు కావడం లేదని, నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికే ప్రమాదం వచ్చిపడిందని విమర్శించారు. మహిళలు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, ఆర్ధిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. విభజన, విద్వేష రాజకీయాలలో బిజేపీ దేశ సమగ్రతకు సవాల్ గా మారిందన్నారు. ప్రభుత్వ సంస్థల నిర్వీర్యం, కార్పోరేట్ సంస్థల అధిపత్యం పెరిగిపోయి దేశ సంపద కార్పోరేట్ల జేబుల్లోకి వెలుతుందన్నారు. ఆయా సమస్యలపై సిపిఐ నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ముగింపు సభకు ఊరూ వాడ కదిలి శత ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహాలక్షి మ్మ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, నాయకులు మాతంగి శ్రీనివాసరావు, యంగల వెంకటమ్మ, శాఖ కార్యదర్శి వంగాల కృష్ణ, తోటపల్లి ఆనందరావు, సొసైటీ డైరక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, తోటపల్లి సునీత, మాతంగి సామ్రాజ్యం, యంగల కృష్ణవేణి, బుంగ నరసింహ, బుంగ గోపి, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# వార్తాపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**టేకులపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :**

పత్రికా రంగంలో వార్త సేకరణలో తనదైన శైలిలో సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో ఉండి దూసుకుపోతున్న వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆళ్లపల్లి ఎస్సై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టేకులపల్లి వార్త రిపోర్టర్ మాలోత్ వినోద్ పాల్గొన్నారు.



# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్ అండ్ బి ఈఈ

**కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త:**

"వార్త" తెలుగు దిన పత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి, జిల్లా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠకులకు మరిన్ని మంచి మంచి వార్తలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, కొత్తగూడెం ఇంచార్జ్ ప్రతాప్, శేఖర్ పాల్గొన్నారు.



రిపోర్టలతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరావు

# "వార్త" కథనాలు భేష్

## - క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పీ

**కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త:**

వార్తాపత్రికలో వచ్చే కథనాలు బాగుంటాయని, మంచి మంచి కథనాలు ప్రచురిస్తున్న పత్రిక సేవలు బేస్ అని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ కితాబిచ్చారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో వార్తాపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, కొత్తగూడెం ఇంచార్జి ప్రతాప్, శేఖర్ పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికలను తీసుకొచ్చిన ఘనత కూనంనేనిదే...

## - రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించండి

## - ఈ ప్రాంత ప్రశాంతత సిపిఐతోనే సాధ్యం...

## - దోపిడీ దౌర్జన్యంలేని పాల్వంచ కోసం కృషి...

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా

**పాల్వంచ టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:**

గత 20 సం.లుగా ఎన్నికలు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాల్వంచను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్పోరేషన్ ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుదే అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రచార జాత సోమవారం రాత్రి పాల్వంచకు చేరింది. ఈ సందర్భంగా జాతాకు నవభారత్ సెంటర్ వద్ద భారీ స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో వందలాది వాహనాలతో దమ్మపేట సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా నటరాజ్ సెంటర్, శాస్త్రి రోడ్ రాజీవ్ గాంధీ రోడ్, కూరగాయల మార్కెట్ నుండి పోస్టాఫీస్ సెంటర్కు చేరుకుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్దికోసం గత ప్రజాప్రతినిధులు పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగకుండా అడ్డువడ్డారని, ఎన్నికల హామీలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ గా తనను గెలిపిస్తే పాల్వంచకు ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చిన కూనంనేని దానిని నిలబెట్టుకున్నారని చెప్పారు. పాల్వంచ సమగ్రాభివృద్ధికి సిపిఐ కట్టుబడి ఉందని, ఈ ప్రాంత ప్రశాంతత, దోపిడీ, దౌర్జన్యం, లంచగొండి తనం లేని పాలన సిపిఐతోనే సాధ్యమని చెప్పారు. శాశ్వత మంచినీటి పరిష్కారానికి అమృత్ స్కీంలో భాగంగా రూ.50 కోట్ల నిధులతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని, కార్పోరేషన్ ఏర్పాటుతో ఇప్పటికే ఈ ప్రాంతానికి రూ.100 కోట్ల అభివృద్ధి నిధులు వచ్చాయని, దశాబ్దాల సమస్యను పరిష్కరించేందుకు కూనంనేని



పాటుపడతున్నారని చెప్పారు. పాల్వంచలో 800 మెగావాట్ల సమార్థం గల రెండు విద్యుత్ ప్లాంట్లు మంజూరయ్యాయని, దీంతో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు. పాల్వంచ సమీపంలో దేశం గర్వించే డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీని నెలకొల్పారని, చదువుల కోసం దేశ విదేశాల నుండి విద్యార్థులు, శాస్త్రవేత్తలు ఇక్కడకి తరలిరానున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ఏగా అసెంబ్లీలో అడుగుపెట్టిన కూనంనేని సాంబశివరావు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ, మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఖమ్మం కేంద్రంగా ఈనెల 18న ఐదు లక్షల మందితో జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభకు ఈప్రాంతం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ వందేళ్ల సుదీర్ఘ కమ్యూనిస్టు ప్రయాణం ఎన్నో ఒడిదుడుకుల నడుమ సాగిందని, రాబోయే వందేళ్లు కూడా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన ఉత్తేజంతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు అడుసుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్కె ఫాయూమ్, గుండాల నాగరాజు, విశ్వేశ్వర రావు, పద్మజ, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వర్గా అజిత్, వేల్పుల మల్లిఖార్జున్, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, కోరే కృష్ణ, ఎస్ఏ రహేమాన్, వల్లపు యాకయ్య, జకరయ్య, నాళ మల్లేష్, బాబూరావు, రవి, అవుల సతీష్, బానోత్ విజయ్ కుమార్, వేముల రాజశేఖర్, బిక్కులాల్, భద్రు, రమేష్, రంజిత్, రవి, జర్పుల మోహన్, సిపిఐ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ములకలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమైనట్లు ములకలపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి. సునీత ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె వెల్లడించారు.ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం పొందేందుకు ఈనెల జనవరి 21వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ వెంట కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఒక్కో పాఠశాలలో 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రవేశం కోరుకునే విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్ష ఆ రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:**



"వార్త" పత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి, జిల్లా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన మర్మం శంకర్

**కొత్తగూడెం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను భద్రాచలం ఆటో జేఏసీ యూనియన్ నాయకుడు మర్మం శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ఎస్పీని కలిసిన జిఎల్ఎస్ జాక్ నాయకులు

**కొత్తగూడెం టౌన్, జనవరి 5 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి.రోహిత్ రాజ్ ను నాయకులూ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 12న జిఎల్ఎస్ జాక్ నాయకులు ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ సన్మాన మహోత్సవ అభినందన సభకు హాజరు కావాలని ఆహ్వానించిన చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆహ్వానించారు. కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్, సర్పంచ్ లకు గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా శాలు ,బోకె ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఎస్పీని కలిసి వారిలో అధికార ప్రతినిధి భట్టు జుంకిలాల్,జనరల్ సెక్రటరీ బర్మావత్ హరి నాయక్,నునావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రంగోత్సవ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 5, ప్రభాతవార్త:**






జాతీయ స్థాయి రంగోత్సవ్ హ్యాండ్ రైటింగ్ కలరింగ్ పోటీలలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన వివిధ తరగతుల విద్యార్థులు 39 మంది జాతీయ పోటీలలో బహుమతులు గెలుచుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులకు సోమవారం పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ను అందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు లాస్య ప్రియ, వేధన్య, మోక్షి త్ కృష్ణ, మనీష్,పునర్వి, యోగితారెడ్డి, ప్రణీత శ్రీ ,జస్విక్, స్వీ కృతి, గాత్రి, అభయ్ కృష్ణ, సాయి స్కందన్, నిరూప, ప్రహాసిని, ధన్విక్, ధాత్రి శ్రీ, కార్తీ సుదీక్ష ,సాయిష్, యక్షి త్, వీక్ష, మోక్షశ్రీ, ముబీనలి, చతుర్వేద్, ఆద్య, సహస్ర, దీపక్, హర్షిత, రిషాన్ జాదవ్, పవిత్ర, యశస్విని లకు మెడల్స్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు రంగోత్సవ్ జాతీయస్థాయి పోటీలలో మెడల్స్ సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పాఠశాల విద్యార్థులు పలు రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీలలో బహుమతులు సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం వలన తమ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయి పోటీలలో రాణిస్తున్నారని తెలియజేశారు. ఈ విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# కరాటే ఛాంపియన్ షిప్‌లో రేజోనెన్స్‌విద్యార్థుల విజయం

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 5, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా స్థాయిలో నిర్వహించిన సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ కరాటే ఛాంపియన్ షిప్ పోటిలో రేజోనెన్స్ శ్రీనివాస నగర్ విద్యార్థులు ప్రతిభచూపి బహుమతులు గెలుచుకున్నారు .ఈ పోటీలలో విద్యార్థులు ఐన జి.జస్మిత, కే. రేష్మ మహి, జి. అక్షర పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ ని సాధించారు విద్యార్థుల విజయం పట్ల పాఠశాల యాజమాన్యం అయిన ఆర్.వి. నాగేంద్ర కుమార్ , నీలిమా హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారుఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# యాదగిరికి టిజేడబ్ల్యూజేఎఫ్ ఘన నివాళి

**ఖమ్మం అర్బన్ ప్రభాతవార్త :**



సీనియర్ జర్నలిస్టులు కట్టే కోల నాగార్జున, మల్లికార్జున్ తండ్రి యాదగిరికు టీజేడబ్ల్యుఎఫ్ యూనియన్ నివాళులర్పించారు. యాదగిరి పెద్దకర్మ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఇటీవల యాదగిరి అనారోగ్యముతో పరమాధించడం జరిగినది ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు ప్రజాప్రతినిధులు జర్నలిస్టు సంఘాలు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది. భాగంగా సోమవారం నాడు ఖమ్మం జిల్ల టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు అందరూ కలిసి కార్యక్రమానికి హాజరై యాదగిరి కుమారులైన నాగార్జున, మల్లికార్జున్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జేఎఫ్ జిల్లాధ్యక్షులు ఖదీర్, నగర అధ్యక్షుడు రాజేంద్ర మూర్తి, తదితరులు ఉన్నారు.

# సైబర్ సెక్యూరిటీ భవిష్యత్ అవకాశాలపై నిపుణుల వర్క్‌షాప్

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 5 ప్రభాతవార్త:**

సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిపుణులు తెలిపారు. ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సైబర్ సెక్యూరిటీ – భవిష్యత్ అవకాశాలు పరిశ్రమ అవగాహన అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పరిశ్రమకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ అత్యంత కీలకమైన రంగమని, విద్యార్థులు ఈ రంగంలో నైపుణ్యాలు సాధించి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వనరుల వ్యక్తిగా ఎస్. ప్రదీప్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ మేనేజర్, హాజరై, సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత, ప్రస్తుత పరిశ్రమ అవసరాలు, హ్యాకింగ్ ముప్పులు, డేటా రక్షణ, అలాగే ఈ రంగంలో కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాయ్, సెక్రటరీ రామకృష్ణ సేవా సమితి ,అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , వివిధ విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**



ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిచ్చాల తిరుమలరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఖమ్మం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు తో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ, ఆదివాసీల హక్కుల కోసం పోరాడడంలో మా సంఘం ముందుంటుందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడమే తమ సంఘ ముఖ్య ఉద్దేశం అన్నారు. గతంలో జరిగిన ఏపీపీ, జేసీజే పరీక్షల్లో తాము న్యాయవాదులకు ఆన్లైన్ క్లాసులు నిర్వహించామని భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు సిద్ధమని, గత నెలలో కొత్తగూడెంలో ఐదవ రాష్ట్ర మహాసభ జరిగిందని త్వరలోనే ఆలిండియా మహాసభ నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఎలాంటి రాజకీయ పార్టీకి అనుబంధంగా లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కిషోర్ అంబేద్కర్, జూనియర్, సీనియర్ , మహిళ న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.

# ప్రపంచ తెలుగు మహాసభల్లో బుక్క సత్యనారాయణకు పురస్కారం

**ఖమ్మం కల్చరల్ జనవరి 5 ప్రభాతవార్త:**

ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో ఖమ్మం నగరానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ,కవి, రచయిత ,నంది అవార్డు గ్రహీత, బుక్క సత్యనారాయణ కు పురస్కారం అందజేశారు. జాషువా కరుణ శ్రీ కవి సమ్మేళనం వేదికపై తన కవితా శీర్షిక,.. 'కోటి దీపాల వెలుగు మన తెలుగు .అనే కవిత శీర్షిక ను కవి సమ్మేళనం వేదికలో చదివి వినిపించారు. ప్రపంచ తెలుగు మహాసభలలో గజల్ శ్రీనివాస్, గజల్ రాజేష్, కొల్లి రమావతి, మారిషస్ దేశ అధ్యక్షుడు దరంబీర్ గోకుల్, ఆంధ్రప్రదేశ్ ,స్పీకర్, చింతకాయల అయ్యన్నపాత్రుడు, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి,, మహాసభల కన్వీనర్ రామచంద్రరాజు ,మాజీ మంత్రివర్యులు సన్నపుడేని రాజకుమారి, కర్ణాటక మాజీ గవర్నర్ జి. రమేష్ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ,హైకోర్టు న్యాయవాది జస్టిస్ మానేవేంద్రరాయి ఎన్టీఆర్ తెలుగు లిటరరీ సంస్థ అధ్యక్షుడు జనార్దన్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. పురస్కారం అందుకోవడం పట్ల పలు సాహిత్య సంస్థలు బుక్క సత్యనారాయణ ను అభినందించారు.






# అధికారులు, ప్రజలు పంచాయితీకి రెండు కళ్ళు

- స్థానిక అధికారులతో సర్పంచ్ సమీక్షా సమావేశం
- సమష్టిగా కృషి చేస్తేనే సంపూర్ణ అభివృద్ధి
- పలు శాఖలపై సమీక్ష
- అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా వుంటా
- గ్రామాభివృద్ధే మన ధ్యేయం
- సర్పంచ్ మర్రి సంధ్య



**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 5:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలోని వివిధ శాఖల సమీక్ష సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలోసర్పంచ్ మర్రి సంధ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమీక్షా సమావేశంలో సర్పంచ్ శాఖల వారీగా సమీక్షి ంచారు. శాఖల వారీగా అధికారులు తమ శాఖల ద్వారా గ్రామంలో జరుగుతున్నటువంటి అనేక కార్యక్రమాలను ఆ సందర్భంగా తలెత్తుతున్న కొన్ని కొన్నిసమస్యలను వివరించడం జరిగింది. అధికారులనుద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ తనకు గ్రామ పంచాయతీ అభివృద్దే లక్ష ్యమని, అధికారులు, ప్రజలు ఇద్దరూ పంచాయితీ కి రెండు కళ్ళ వంటి వారని, మీ వల్ల ప్రజలకు, ప్రజల వల్ల మీకు సమస్యలు తలెత్తకుండా మధ్య వారధిగా ఉంటానని, అదే క్రమంలో గ్రామ పంచాయతీ కి అధికారులు సంపూర్ణంగా సహకరించి మీ మీ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ఏదైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తేవాలని, అందరం కలసి కట్టుగా పనిచేస్తేనే గ్రామాభివృద్ధి సాధించగలుగుతామని అన్నారు. కరోనా వంటి కష్టకాలంలో మరియు గోదావరి వరదలప్పుడు ఏ విధంగా అయితే అందరూ అన్ని శాఖలు సమిష్టిగా పని చేసి గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడారో, అదే స్పూర్తి నీ మల్లొక్కసారి కొనసాగించాల్సి న అవసరం ఏర్పడ్డదని, ప్రజల్లో కూడా మీ మీ స్థాయిలో కృత్రిమంగా మానవ తప్పిదం తో ఏర్పడే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని, మరీ ముఖ్యంగా విద్యా, వైద్య శాఖలు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని అలాగే గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి అన్ని శాఖలు గ్రామపంచాయతీ తో అనుసంధానంగా పనిచేస్తూ మొండికుంట గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ వివిధ శాఖల గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం జిల్లాకై గర్వకారణం

- పోటీలకు అన్ని పూర్తి ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పినపాక, ప్రభాతవార్త, జనవరి 05:** జాతీయస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలు మన జిల్లాలో నిర్వహించడం నిజంగా గర్వకారణం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ అన్నారు. మండల పరిధిలోని ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జనవరి 7 నుంచి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలకు సంబంధించి అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీల నిర్వహణ నేపథ్యంలో చేపడుతున్న ప్రాంగణ అభివృద్ధి పనులు, కబడ్డీ కోర్టుల నిర్మాణం, ప్రేక్షకుల గ్యాలరీలు, క్రీడాకారుల వసతి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధం, తాగునీరు, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, సూచనలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కబడ్డీ లాంటి ప్రముఖ క్రీడా పోటీలను జిల్లాలో నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చే కార్యక్రమం కావడంతో ఎక్కడా చిన్న లోపలు సైతం తలెత్తకుండా అత్యుత్తమ ప్రమాణాలతో పోటీలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులు, రిఫరీలు, అధికారులు, మీడియా ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశమున్నందున ముందస్తు ప్రణాళికతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. క్రీడాకారుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వసతి గృహాల్లో పరిసరాల పరిశుభ్రత, నాణ్యమైన భోజన ఏర్పాట్లు, స్వచ్ఛమైన తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. క్రీడాకారుల ఆరోగ్య భద్రత దృష్ట్యా 24 గంటల వైద్య సేవలు, అంబులెన్స్, ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పోటీ ప్రాంగణం, వసతి ప్రాంతాలు, ప్రధాన రహదారులపై తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ సహకారంతో ఫైర్ సేఫ్టీ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోటీ ప్రాంగణం పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పోటీలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి అధికారి తన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలని అయన ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్షి ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పులుసు బొంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పాయం వినతి
- పినపాక కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలు సీఎం దృష్టికి



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 05:** పినపాక నియోజకవర్గంలోని పులుసు బొంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి లక్ష ్యంగా అవసరంమైన నిధులు వెచ్చించాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి కోరారు. అనంతరం ఆయన ప్రభాత వార్తతో ఫోన్ లో మాట్లాడారు. పినపాక నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అలాగే భూపతిరావుపేట, చింతల బయ్యారం, అన్నారం ప్రాంతాల్లో గోదావరి ఆధారిత ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా కిన్నెరసాని నదిపై ఎత్తిపోతల పథకాలు, జల్లేరు వాగు, మల్లన్న వాగు, ఏడుమేలికల వాగులపై సాగునీటి పథకాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలనిముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా టేకులపల్లి మండలంలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టును విభజించి, గుండాల, ఆళ్లపల్లి మండలాలను కలిపి కొత్త ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా టేకులపల్లి పీఎస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆళ్లపల్లి మండలాన్ని గుండాల సర్కిల్‌లో కలపాలని కోరినట్లునియోజకవర్గంలో ఫారెస్ట్ అనుమతులు లేక నిలిచిపోయిన అభివృద్ధి పనులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని, అలాగే భవిష్యత్ అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులు సులభంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరినట్లు చెప్పారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో కొత్త ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని, ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం సారపాక, మొండికుంట, రామానుజవరం ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా అటవీ ప్రాంతాల్లో సాగు చేసుకుంటున్న గిరిజన, రైతులకు పోడుపట్టాలు మంజూరు చేయాలని, వారి జీవనోపాధి భద్రతకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న పలు కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను సమగ్రంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే పాయం

# దానూరి అబ్బయ్య స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 5:**



మల్లెల మడుగు గ్రామంలో సోమవారం సర్పంచ్ మచ్చా నరసింహరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు బారాజు సంపత్ ఆధ్వర్యం లో మల్లెలమడుగు మాజీ తొలి దళిత సర్పంచ్ దానూరి అబ్బయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దానూరి అబ్బయ్య స్మారక స్థూపం వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య హాజరయ్యారు. హాజరైన కార్యకర్తలనుద్దేశించి వారు మాట్లాడుతూ దానూరి అబ్బయ్య స్ఫూర్తి నేటి తరం కాంగ్రెస్ నాయకులకు ఆదర్శమని, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేశారని, పార్టీ పార్టీకి అతని చేసిన సేవలు గుర్తించి ఆయనకు సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం ఇచ్చి గెలిపించుకున్నదని పార్టీని నమ్ముకొని ఉన్నవారికి పార్టీ అధిష్టానం ఎన్నడు మోసం చెయ్యదని అన్నారు. స్థానిక సర్పంచ్ నరసింహారావు మాట్లాడుతూ, ఆయన గ్రామానికి అయిన మొట్ట మొదటి దళిత సర్పంచ్ అబ్బయ్య అని, ఈ రోజు ఇదే గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నాకు అవకాశం వచ్చిందని ఆయన అడుగు జాడల్లో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కోసం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కుంజ జాను, తూము పెద్ద రాఘవులు, ఆవుల రవి, రాగం మల్లయ్య, రేసు సంజీవరెడ్డి, బచ్చు వెంకటరమణ, కొండ బత్తుల ఉపేందర్, దారపు శ్రీను, మానాది సైదులు, చెంచల రాము, సామకూరి వెంకన్న, పద్దం నరసింహారావు, గొడ్ల నాగేశ్వరావు, మరియు వారి కుటుంబ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఎస్ఓ ప్రేమ్ కుమార్

- రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 5:** అశ్వాపురం మండలంలోని నెల్లిపాక ,అశ్వాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఎస్ఓ ప్రేమకుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని, తగు తేమ శాతానికి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాటాలు పెట్టించి వెంటనే రవాణా అయ్యేటట్లు చూడాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి శివకుమార్ అశ్వాపురం సీఇఓ కొమ్మూరి వెంకటేశ్వర్లు, అశ్వాపురం, నెల్లిపాక ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు ఇర్పా వెంకటేశ్వర్లు, పాల నాగేశ్వరరావు, స్టాఫ్ అసిస్టెంట్ బుర్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ దందా విద్యార్థులపై రూ.1500 వార్షికోత్సవ ఫీజు భారం!

- తల్లిదండ్రులు మోయలేని అధిక ఫీజుల దెబ్బ..
- పిల్లల భవిష్యత్ పేరుతో దోచుకుంటున్న యాజమానులు!
- స్కూల్ ఫంక్షన్లు, యూనిఫామ్‌లు.. అన్నీ విద్యార్థుల జేబుల్లో నుంచే దండుకోవాలా?
- ఉన్నతాధికారులు ప్రైవేట్ స్కూళ్లకు వత్తాసు..
- ఫిర్యాదులు వచ్చినా కన్ను మూస్తున్నారా?
- విద్యార్థి సంఘాలు ఎక్కడికి పోయాయి?
- దోపిడీకి ఊడిగం చేస్తున్నాయా?
- టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఫైర్

**ఇల్లందు, జనవరి 5, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపార దందాగా మార్చి, తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్నాయని ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లల భవిష్యత్ పేరుతో ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయిస్తున్న తల్లిదండ్రులను టార్గెట్ చేసి, యాజమానులు ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. సంవత్సర ఫీజులు ఒకవైపు వసూలు చేస్తూనే, పుస్తకాలు, యూనిఫామ్‌లు, స్పోర్ట్స్ డ్రెస్‌లు వంటి వాటిని తమ సూచనల మేరకు కొనుగోలు చేయమని బలవంతం చేసి, కమిషన్లు లాక్కుంటున్నారని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మండిపడ్డారు. ఇటీవలి




కాలంలో స్కూల్ యానువల్ ప్రోగ్రామ్‌లకు స్పెషల్ డ్రెస్‌లు పేరుతో కూడా ఇష్టారాజ్యంగా డబ్బులు దోచుకుంటున్నారని తల్లిదండ్రులు, రాజకీయ నాయకులు బహిరంగంగా మండిపడుతున్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై ఉన్నతాధికారులు కన్ను మూస్తున్నారని, ఫిర్యాదులు వచ్చినా యాజమాన్యాలకే వత్తాసు పలుకుతున్నారని విమర్శలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి దోపిడీలకు విద్యార్థి సంఘాలు గతంలో ఆందోళనలు, నిరసనలు చేసేవి.. కానీ నేడు అవి ఎక్కడికి పోయాయి? ఉనికి కూడా లేకుండా పోయాయా అంటూ సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణంలోని ఓ ప్రముఖ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థుల నుంచి రూ.1500 చొప్పున వసూలు చేయడంపై తల్లిదండ్రులు భగ్గుమంటున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ముద్రగడ వంశీ మరింత ఘాటుగా స్పందించారు. ప్రైవేట్ స్కూళ్ల యానువల్ సెలబ్రేషన్‌లు స్కూల్ ప్రతిష్ట పెంచుకోవడానికే తప్ప విద్యార్థుల జేబులు దోచుకోవడానికి కాదని వంశీ ప్రశ్నించారు. వేలాది రూపాయల ఫీజులు వసూలు చేసి భారీ లాభాలు ఆర్జిస్తున్న యాజమానులు, తమ ఖర్చులను తాము భరించాలి.. విద్యార్థులపై భారం మోపడం దారుణమని ధ్వజమెత్తారు. ఈ దోపిడీ దందాపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

ఇల్లందు అర్బన్, జనవరి 05, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశానుసారం సోమవారం నాడు యస్ ఓ టు జి యం కార్యాలయం నందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఏయంబి, ఏ,బి టైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించబడినది. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్ చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడమైనది. ఈ సందర్భముగా ఎస్ ఓ టు జీఎం రామస్వామి మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబందనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్



నరసింహరాజు, డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం (ఐ.ఇ.డి) ప్రభాకర్ రావు, సీనియర్ పర్సనల్ జి.సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్న,ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన ఘనత మాది

- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్

ఇల్లందు అర్బన్, జనవరి 05, ప్రభాతవార:



మున్సిపాలిటీ పరిధిలోనీ 8,13,15 వార్డులలో వార్డ్ బాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు హరిప్రియ పాల్గొని బస్తీల లోని ముఖ్యులు పెద్దలతో కలిసి బిఆర్ ఎస్ హయాంలో ఇల్లందు మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని చర్చిస్తూ వివరించడం జరిగింది.... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ,విఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంతో వెనుకబడి ఉన్న ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడం జరిగిందని,ఇక అవదు సాధ్యం కాదు అనుకున్న బస్ డిపో కలనీ, సాధించుకోవడం జరిగిందని, దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్న ఇల్లందు డయాలసిస్ బాధితులను దృష్టిలో ఉంచుకొని, మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ ఆనాటి ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తో చర్చించి మరి ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల నందు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగిందని, గర్భిణీ స్త్రీలకు టిఫ స్కానింగ్ తో పాటు, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలోనే సిజేరియన్ ఆపరేషన్ల కొరకు వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయించడం జరిగిందని, అంతేకాకుండా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కూడా, మంజూరు చేయించుకున్నామని, ప్రతి ఇంటికి సంక్షేమాన్ని ప్రతి వీధికి అభివృద్ధితో పాటు కరోనా కష్ట కాలంలోనూ కూడా అండగా ఉన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ పార్టీ అని, గుర్తు చేశారు. తనకంటే ముందుగా ఎమ్మెల్యేగా పనిచేసిన వారు కూడా నియోజకవర్గ అభివృద్ధి వైపు



అడుగులు వేసిన పాపాల పోలేదని, ఈనాడు ఓటు వాడికే నైతిక హక్కు ఒక్క గులాబీ పార్టీకే ఉందని, మార్పు పేరుతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి నేడు ప్రజలుఅరిగోశలు పడుతున్నారని, ఒకవైపు ఉచిత విద్యుత్ అంటూనే విద్యుత్ కోతల గురిచేస్తూ ఒక్క యూనిట్ దాటితే మిగిలిన 200 యూనిట్లకు కలిపి చార్జీలు వసూలు చేస్తున్నారని, ఒక ఇంట్లో ఒక మహిళకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అని పెట్టిల చార్జీలు రెండింతలు చేశారని, ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్క అభివృద్ధి పథకాన్ని అయినా ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని అయినా కాంగ్రెస్ పార్టీ తీసుకొని వచ్చిందా అసలు ఇల్లందు మున్సిపాలిటీలో ఈ రెండు సంవత్సరాల కాలంలో తీసుకువచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటన్నది, చేసిన అభివృద్ధి అనేది ఏమిటనేది ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించుకొని మీ స్వతహాగా చర్చ పెట్టాలని సూచించారు. ఇప్పటివరకు ఎలాంటి నిధులు తేకుండా ఆనాడు మనం ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మంజూరు చేసిన నిధులకు మళ్ళీ మళ్ళీ శిలాఫలకాలు వేస్తూ ప్రారంభోత్సవాలు చేస్తున్నారే తప్ప ఎక్కడా కూడా కొత్త పనులు తీసుకొని వచ్చింది లేదు అని అసలు ఇల్లందు మున్సిపాలిటీకి చేసింది ఏమిటి అని ప్రజలు గుర్తుంచుకొని మున్సిపాలిటీ ఎన్నికలు ఎప్పుడు సమీపించిన మీ ఇంటి పార్టీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబార్,ఇల్లందు ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వర్లు ,ఇల్లందు పట్టణ మాజీ వార్డ్ కౌన్సిలర్లు, కడకంచి పద్మ, చీమల సుజాత, 8వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలడుగు రాజశేఖర్, 13 వార్డు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కడకంచి వీరస్వామి,15 వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావేటి రమేష్, ఎస్కే ఇమ్రాన్,యువజన నాయకులు నాయకులు గిన్నారపు రాజేష్, చాంద్ పాషా మీర్జా బేగ్,,నెమలి నిఖిల్, కొండు రవికాంత్, బజారు సత్యనారాయణ, ఇల్లందు పట్టణ మహిళ ఉపాధ్యక్షురాలు కొడగండ్ల నారాయణమ్మ, రెహానా, సల్మా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

ఇల్లందు, జనవరి 5, ప్రభాతవార్త:



మండలంలోని సిఎస్పీ బస్తీ గ్రామ పంచాయతీలోని 1వ వార్డు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం సర్పంచ్ మోకాళ్ళ లావణ్య కృష్ణప్రసాద్ శంకుస్థాపన చేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పెళ్లయిన అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకూబ్ ఖాన్, వార్డ్ నెంబర్లు ఆలం సారిక, గరిగ నాగమణి, పినబోయిన వెంకటేశ్వర్లు, పొడుగు ఎల్ల బాయ్, ఎస్.కె. పాషా, వీరబోయిన లక్ష్మి ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడితి శ్రీనివాస్, మేరీ, పాకలపాటి సాగర్, దయ్యాల మల్లయ్య, రాజేశ్వర్, మారపల్లి రవీందర్, కోటమ్మ, మూతి దశరధి, యండి ఘని, అంజి, ఎర్రబెల్లి రాజశేఖర్, ఈశ్వర్, భుక్య సక్కు బాయ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిచ్చే ఉద్యమ సభ

ఇల్లందు అర్బన్, జనవరి 5, ప్రభాతవార్త :

జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుక భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిచ్చే ఒక ఉద్యమ సభ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. సోమవారం ఇల్లందుకు చేరుకున్న ప్రచార జాత యాత్రకు సిపిఐ శ్రేణులు ఇల్లందులోని 21 ఏరియా నుండి బైక్ ర్యాలీలతో స్వాగతం పలికారు. అనంతరం ఇల్లందు పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇంకా మనుగడ ఉందంటే అందుకు కమ్యూ నిజమే పునాదిగా ఉంటుందన్నారు. జనవరి 18న జరిగే మహాసభకు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, దేశం నలుమూల నుండి 5 లక్షల మందితో మహాసభను నిర్వహిస్తామన్నారు. ఇల్లందు ఉద్యమాలకు పురిటిగడ్డని, ఇక్కడినుండే తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో సిపిఐ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేసి మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ల కోసమే ఉపాధి హామీ పథకంలో మార్పు తీసుకువచ్చారని, దీని వెనుక పెద్ద కుట్ర దాగుందన్నారు. 1940 నుండి సింగరేణి కి ఎనిమిది దశాబ్దాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఏఐటీయూసీ నాయకత్వం వహించింది అన్నారు. జీనా రెయితే మరణ సికో అనే నినాదంతో స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ కి స్ఫూర్తినిచ్చిన జెండా కమ్యూనిస్టు జెండా అన్నారు. చాలా రాజకీయ పార్టీలు అధికారం ఉన్నప్పుడే ఉన్నాయి, అధికారం పోయాక అంతమైపోయాయని, కానీ ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీలు అధికారం ఉన్నా లేకున్నా ఇప్పటికి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్యా, ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి రాము, ఏఐవైఎస్ జిల్లా కార్యదర్శి పాహిం, హరీష్, సిపిఐ పట్టణ మండల కార్యదర్శి లు బాస శ్రీనివాసరావు బొప్పిశెట్టి సత్యనారాయణ, సిపిఐ బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, గూగుల్ కృష్ణ,మంచాల వెంకటేశ్వర్లు, కుమ్మరి రవీందర్, ఉడుత ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు



## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

**అశ్వారావుపేట రూరల్, జనవరి 5 (ప్రభాతవార్త):** రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా అశ్వారావుపేట పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావే



శంలో పురపాలక సంఘ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్ జాబితా, ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా ఓటర్ల వివరాలను తెలిపారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ వరకూ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రాతపూర్వకంగా వివరించాలని సూచించారు. ఇందుకు పోలింగ్ స్టేషన్లు మార్చాలని వచ్చిన అభ్యంతరాలను పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీల నాయకులు మెట్ట వెంకటేష్, చిరంజీవి, యుఎస్ ప్రకాషరావు, బత్తిన పార్థసారధి, తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, బూసి పాండురంగారావు, నార్లపాటి శ్రీనివాసరావు, దేగల రామచంద్రరావు, గన్నెన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా తీరుపై సిపిఐఎంఎల్ మాస్కలెన్ నిరసన

### ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధంచేసి నిరసన

**దమ్మపేట, జనవరి 5 (ప్రభాతవార్త):** వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ మండలంలోని గండుగులపల్లి, మండల కేంద్రం దమ్మపేటలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సంద



ర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్కలెన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులని ఆక్రమించడం కోసం సంపదపై ఆధిపత్యం కోసమే దాడులను చేస్తూ యుద్ధాలకు పాల్పడుతూ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న సామ్రాజ్యవాదం పోరాడాలని అన్నారు. వెనుజుల దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ ఆధిపత్యానికి వ్యతిరేకంగా వెనుజుల ప్రజలకు అండగా నిలబడదామని అన్నారు. అలాగే భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, పద్దం జోగయ్య, పందూరి వీరబాబు, కాక లక్ష్మయ్య, శ్రీరామ్ మూర్తి, కిరణ్, శీలం మార్కం దేయులు, పిచ్చయ్య, గంగాధర రాఘవులు, తదితరులుపాల్గొన్నారు

## బర్లగూడెం పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ కిషన్ నాయక్

**కామేపల్లి, జనవరి 5 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం బర్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో అంగ న్వాడి సెంటర్ లో విద్యార్థులకు యూని ఫాం ను సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్ చేతుల మీదుగా సోమవారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో బర్లగూడెం ప్రాథ మిక పాఠశాల



ఉపాధ్యాయులు శంకర్, కొ త్త తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పా ల్గొన్నారు.

## కోనేటి శివాలయంలో ప్రత్యేక పూజలు

**అశ్వారావుపేట రూరల్, జనవరి 5 (ప్రభాతవార్త):** పట్టణ పరిధిలో కోనేరు బజారులో వెలసిన అతి పురాతన కాశి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ గురుస్వామి



ఏసు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో తెల్లవా రుజాము నుండి భక్తులు శివాలయానికి తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం కాశి అన్నపూర్ణ దేవికి నైవేద్యాలు సమర్పించి మహాప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్నసంతర్పణ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు.

## యూరియా వాడకంపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులంతా హాజరు కావాలి

### కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి

**కామేపల్లి, జనవరి 5 (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, కొమ్మినేపల్లి, పాత లింగాల రైతు వేదికల లో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవ సాయ శాఖ అధికారి భూక్యతారా దేవి సోమవారం తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి 11.30 గంటల



వరకు రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం కొనసాగుతుందని తెలిపా రు. వ్యవసాయ శాఖ అధికారిక వాట్సాప్ ఛానల్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ యూట్యూబ్ ఛానల్ వాటిని సబ్స్క్రిప్ష న్.. చేసు కోవడం, వరి, పత్తి పంట కోతల అనంతరం పంట అవశేషాల నిర్వహణ .యూరియా ఎరువును తగుపాళ్లలో దఫా లుగా వాడటం పై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని తెలిపారు. వేసవి లో వేసే పప్పు దినుసుల పంటల యాజ మాన్య పద్ధతులు, నువ్వుల పంట యాజ మాన్య పద్ధతులు, ఫార్మర్ రిజిస్ట్రేషన్, శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖీ వారి సందేహాలను నివృత్తి చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభ్యుద య రైతులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తారా దేవి కోరారు.






## పామాయిల్ ఫ్యాక్టరీ నూతన మేనేజర్ కు సన్మానం

**దమ్మపేట రూరల్ జనవరి 5 (ప్రభాత వార్త):**



అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ నూతన మేనేజర్ గా నియమితులైన నాగబాబు, డిప్యూటీ మేనేజర్ గా నియమితులైన రాజేష్ లను స్థానిక రైతులు సోమవారం సన్మానించారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ గతంలోని ఉత్పత్తి ఆయిల్ ఎక్స్ట్రాక్షన్ రేటు (ఓయిఆర్) పరంగా కొత్త రికార్డు సృష్టించిందని నూతన మేనేజ్మెంట్ బృందం ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని ఆకాంక్షి ంచారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ రైతులకు అందిస్తున్న సేవలను రైతులు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ రైతులు ఎర్రంశెట్టి సత్యనారాయణ, భోగి లక్ష్మీ నారాయణ, జగన్, సవీన్, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్

**దమ్మపేట రూరల్ జనవరి 5 (ప్రభాతవార్త):**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈనెల 7 తేదీన ఖమ్మం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. 7 తేదీన బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేటీఆర్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులను శాలువతో సత్కరించి అభినందిస్తారని దొడ్డా రమేష్ తెలియజేశారు. కేటీఆర్ పర్యటనకు ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## వనదేవతలను దర్శించుకొని మొక్కులు

**గూడూరు, జనవరి 5, (ప్రభాతవార్త):** మండలంలోని వట్టివాగు చింతలగట్టు సమ్మక్క జాతర ప్రాంగణాన్ని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జాతర పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆయన వనదేవతలను దర్శించుకొని మొక్కుకున్నారు. ఈ ప్రాంతంపై సమ్మక్క సారాలమ్మ దేవతల చల్లని చూపు ప్రసరించాలని, అభివృద్ధికి వనదేవతల దీవెనలు ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

కారేపల్లి. జనవరి 5 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని భాగ్యనర్ తండా బొట్రాస్ కుంట వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గత 41 రోజుల నుండి దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహి



ంచారు. ఇరుముడి కార్యక్రమానికి మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దీక్ష తీసుకున్న స్వాములు ఎంతో కఠోరంగా భక్తి పూలతో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు మండల నాయకులు అజ్మీర వీరన్న, గూగులోత్ సురేష్, స్వాములు భూక్య కిషన్ గురు స్వామి, భూక్యా రాం కిషోర్ స్వామి, గుగులోత్ హారు స్వామి , బానోత్ రాజేష్ స్వామి, ,గుగులోత్ సాయి స్వామి, బానోత్ హున్య స్వామి, మధు స్వామి, కల్యాణ్ స్వామి, బాణోత్ సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మార్గాన్ని మరమ్మతులు చేయించిన సర్పంచ్

కారేపల్లి జనవరి 5 ప్రభాతవార్త

రహదారి మార్గంలో చెట్లు పూర్తిగా అల్లుకున్న క్రమంలో ప్రజల ఇబ్బందులను గమనించిన గ్రామ సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు పాలకవర్గంసోమవారం జెసిబి ద్వారా చెట్లను తొలగించి శుభ్రం చేశారు. గిద్దె వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ముత్యాలమ్మ కుంట కట్ట ఊరు దగ్గర నుండి రైతులు వెళ్లే దారి మూసుకుపోయి ఉండటంతో గత కొన్ని



నెలలుగా రైతులు ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి మార్గాన్ని పూర్తిగా చదును చేయడంతో పాటు ప్రయాణించడానికి వీలుగా మరమ్మతులు పూర్తి చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ వీసాల మాట్లాడుతూ పంచాయతీలో అంతర్ రహదారుల పై వరద నీరు నిల్వ ఉండకుండా చూస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి పంచాయతీ అభివృద్ధి లక్ష ్యంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డేగల ఉపేందర్ పంచాయతి సెక్రటరీ రమేష్ గ్రామస్తులు కల్తీ అశోక్ కన్నెబోయిన చంద్రశేఖర్ కల్తీ అరుణ్ కుమార్ కిరణ్ భవన్ కుమార్. పవన్ పంచాయతీ సిబ్బంది వీసాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ సంధ్య

ఏన్కూరు,జనవరి 05, ప్రభాతవార్త :

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏన్కూరు ఎస్ఐ నారబోయి న సంధ్య ప్రజలకు సూచించారు. మండల కేంద్రమైన ఏనుకూరులో ప్రజలకు సైబర్ నేరాలపై ఎస్ఐ సంధ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నార బోయిన సంధ్య మాట్లాడుతూ. ఆపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి..వ్యక్తి గత బ్యాంకు సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దని ప్రజలకు ఆ మె విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలు పెరిగి..ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగు తున్నాయని..వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దు అని ఆమె అ న్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో



మోసపోతే వెంటనే 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయాలన్నారు. అవసరమైతే 100కు డయల్ చేయడం లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. పండుగల సమయ ములో బహుమతులు..క్యాష్ బ్యాక్ లు..డిస్కౌంట్ ఆఫర్ తో ప్రజలను మో సం చేయడం జరుగుతుందని వీటన్నిటిని గమనించాల్సి న అవసరం ఉందని ఆమె తెలిపారు. నకిలీ లింకులు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని ఆమె సూచించారు. వాట్స ప్.. ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనవసర మైన లింకులపై క్లిక్ చేయవద్దని ఆమె అన్నారు. అటువంటి లింకులు వచ్చిన ప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. సోషల్ మీడియాలో అనవసరమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపి అనేక నేరాలకు పాలు పడుతున్నట్లు ఆమె తెలిపారు. బ్యాంకు అధికారులమని మీకు లోన్ మంజూరు చేస్తామని..రుణమాఫీ వస్తుందని..కేవైసీ అప్డేట్ చేయాలని మీకు తెలియని లింకులు పంపిస్తే వాటిని ఓపెన్ చేయ వద్దు అని..జాగ్రత్తగా ఉండా లని ఆమె సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరు గుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఓటిపి షేర్ చేయడం..ఆన్ లైన్లో ఉద్యోగా ల కోసం వెతకడం..ఆన్ లైన్ కస్టమర్ కేర్ నెంబర్స్ వెతకడం మొబైల్ ఫోన్ కి వచ్చే అనుమానిత లింక్స్ క్లిక్ చేయగానే మన అకౌంట్లో ఉన్న డబ్బులు ఖాళీ అవుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలికోశాధికారిగా కొండపల్లి

కారేపల్లి జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు వర్తింపచేయాలని విజయ విఘ్నేశ్వర అర్చక పర్వత సంఘం కారేపల్లి కామేపల్లి మండల అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ అన్నారు. సోమవారం కారేపల్లి లో మాట్లాడుతూ అర్చక సంఘం కోశాధికారిగా కొండపల్లి శ్రీనివాసరావు ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ నిధికి నిధులు మంజూరు చేస్తూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వివి సురేష్ శర్మ సలహాదారులు జై వెంకటేశ్వర శర్మ కోశాధికారి జి లక్షీ ్మనారాయణ శర్మ ముఖ్య సభ్యులు చల్ల రామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## వైరా వార్త




## ఊట్కూర్ లో డైరీ ఫామ్ ను ప్రారంభించి న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్

కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన కొనకంచి డైరీ ఫామ్ ను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కామేపల్లి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమా ర్ సోమవారం ప్రారంభించారు. గ్రామీణ బ్యాంక్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసి న డైరీ ఫామ్ ను మేనేజర్ ప్రారంభించ




డం జరిగింది. అనంతరం ఆయన మాట్లా డుతూ డైరీ ఫామ్ ను ప్రజలు, రైతులు, వి ని యోగదారులు న ద్వినియోగం చేసుకో వాలని కోరారు. బ్యాంకు సేవలను వినియో గించుకొని బ్యాంక్ అభివృద్ధికి ప్రతి ఒక్క రు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ చంద్రశేఖ ర్, సిబ్బంది భవాని, యుగంధర్, స్థానిక సర్పంచ్ ఈసం హనుమంతరావు, ఉప సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్, డైరీ ఫా మ్ నిర్వాహకులు కొనకంచి శంకర్ రావు, అరుణ, కొనకంచి రాకేష్, ఇందు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు, గ్రామ పెద్దలు ఏపూరి పెద్దబాబు, ఏపూరి లతా దేవి, మాజీ సర్పంచ్ కొడెం సులోచ న, పాశం హనుమంతరావు, వార్డు సభ్యు లు, రైతులు, గ్రామస్తులు, పాల వినియోగ దారులు తదితరులు పాల్గొన్నారు.

## మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలి

### స్త్రీల కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రి భాయి పూలే ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమ

కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:

మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని, సమాజంలోని అట్టడు గు వర్గాల స్త్రీల విద్య, సమానత్వం అభ్యు న్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామే పల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో భార త దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 195వ, జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ మహిళల విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుం దని, సమాజంలోని చాందస భావాలు మారుతాయని, కుల, మత, వర్గ భేదాలు తగ్గుతాయని జీవితాంతం మహిళల విద్య కోసం కృషి చేసిన తొలి ఉపాధ్యా యురాలు సావిత్రి భాయి పూలే అన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుం దని 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారం భించిందని, కుల వ్యవస్థ, అంటరాని తనంకు వ్యతిరేకంగా, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా సావిత్రి భాయి పూలే భావించిందని అన్నారు. పీడిత ప్రజలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకరిణి సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మను వాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సి న అవసరం చాలా ఉందని అన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూ లే జయంతి జనవరి 3ను మహిళా ఉపా ధ్యాయుల దినోత్స వంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా వైరా డివిజన్ అద్యక్ష, కార్యదర్శులు కొండెబోయిన ఉమావతి, గుడిమెట్ల రజిత, డివిజన్ నాయకురాలు మచ్చా మణి, తాతా పద్మ, తాళ్ళపల్లి విజయ, పెద్దమళ్ళ పద్మ తిలకం, బాణాల వెంకట్రావమ్మ, కేసగాని నీలిమ, భూక్యా విజయ, మాడపాటి సుజా త, హేమలత, షేక్ మజీద్, బి. షేక్ రెహనా తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి సూపర్వైజర్ రమ

కారేపల్లి జనవరి 5 ప్రభాతవార్త:

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ రమణ అన్నారు. సోమవారం చీమలపాడు సెక్టారు పరిధిలోని జైత్రామ్ తండా అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ మూడు జయంతి అధ్యక్షతన ఏ ఎల్ ఎం ఎస్ ఎస్ సి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ ఆకుకూరలు, పాలు, గుడ్లు ,పండ్లు వంటి వాటితో పాటు క్యాల్షియం టాబ్లెట్ , ఐరన్ టాబ్లెట్లు కూడా సెంటర్లోనే వే సుకోవాలన్నారు .గర్భిణీ ,బాలింతలు ఆరోగ్యలక్షి ్మ భోజనము అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని అన్నారు. తక్కువ బరువు ఉన్న ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ సూపర్వైజర్ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుందనీ ,అలాగే వారికి పల్లె దవాఖానాలో డాక్టర్ కి చూపించి పరీక్షలు నిర్వహించి సూపర్వైజరీ ఫీడింగ్ ఇప్పించడం జరుగుతుందనీ తెలిపారు. అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు ఉన్నట్లయితే వారికి ఆకలి పరీక్ష నిర్వహించి, ఎన్ ఆర్ సి కి పంపించాలని, ఈ అవకాశాన్ని తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడు జయంతి , ఉప సర్పంచ్ పోయినబోయిన నరసింహారావు, బానోతు తులసి రామ్, మూడు వీరభద్రం, సూపర్వైజర్ ఎం.రమణ అంగన్వాడి టీచర్ భూక్య శారదా, బిందు, వంగాల శ్రీలక్షి ్మ ,స్కూల్ టీచర్లు ఇంద్ర , శ్రీలత పాల్గొన్నారు.



# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాస్ లైన్ పార్టీ...

సత్తుపల్లి జనవరి 5 ప్రభాతవార్త:

వెనుజుల అధ్యక్షుడు నికోలస్ మథురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని నిలిపివేయాలిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ కాకర్లపల్లి సెంటర్ లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడిశరత్ మాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులని ఆక్రమించడం కోసం సంపదపై ఆధిపత్యం కోసమే దాడులను



చేస్తూ యుద్ధాలకు పాల్పడుతూ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న సామ్రాజ్యవాదం ప్రత్యేకంగాపోరాడాలని,వెనుజుల దేశ అధ్యక్షుడు నికోలాస్ మథురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోగాంటనారాయణ, మణికల వెంకటేశ్వర్లు, పాకాల ప్రకాష్ రావు, ఉప్పువ్వ వెంకటేశ్వరావు, సంజీవరావు, నాగరాజు, సత్తిబాబు, వెంకటేశ్వరావు , ఈశ్వచారి తదితరులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర్య సమరయోధుడు, కుమ్మర్ల ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమ నేత ఈశ్వరయ్య సేవలు ఆదర్శనీయ...

**- రాష్ట్ర టీకేఎస్ కార్యాలయంలో ఈశ్వరయ్య వర్ధంతి వేడుకలు..**

సత్తుపల్లి జనవరి 5 ప్రభాతవార్త:

కీర్తి శేషులు జాలిగామఈశ్వరయ్య స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ స్కూల్ ఉద్యమం తెలంగాణ పోరాట ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ బీసీలచైతన్యానికి,సమాజంలోఅట్టడుగున ఉన్న కుమ్మరకుల సామాజిక వర్గ ఐక్యతకు, ఆత్మగౌరవ హక్కుల రక్షణకు విశేషకృషిచేసిన వ్యక్తి జాలిగామ ఈశ్వరయ్య సేవలు నేటియువతరానికిస్ఫూర్తిదాయకమని, తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ లీగల్ అడ్వైసర్ మలికంటి వెంకన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మలికంటి సిద్దయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ లు ఆదర్శనీయమని అన్నారు . తెలంగాణ కుమ్మర సంఘం 880/ 2014 రాష్ట్ర శాఖ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో 16వ వర్ధంతి సందర్భంగాకీర్తి శే.లు జాలిగామ ఈశ్వరయ్య చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాలిగామఈశ్వరయ్య జీవితంసంఘసేవ అంశంపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ఈశ్వరయ్య నాలుగు దశాబ్దాల పాటు కుమ్మర సామాజిక వర్గ శ్రేయస్సుకు కృషి చేసిన గొప్ప సంఘ సేవకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కుమ్మం˘కుల వృత్తిదారుల అభివృద్ధికి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కుమ్మర్ల సమస్యలపై ప్రాతినిధ్యం జరిపారు. కుమ్మర కుల ప్రగతికి పాటుపడిన ఈశ్వరయ్య సేవలు చరిత్ర లోచిరస్మరనీయం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తు ఆంధ్ర. రాష్ట్రీయ కుమ్మర సంఘం స్థాపించి 4 దశబ్దాలుగా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి యువతరానికి బాధ్యతలు ఇచ్చి, తెలంగాణ ఉద్యమములో కొండాలక్ష్మన్ బాపూజీ నాయకత్వంలో తెలంగాణ ప్రజా పార్టీ వ్యవస్థాపక కార్యదర్శిగాతెలంగాణ రాష్ట్ర సమితి బిసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పదవులు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా బిసి లను కుమ్మర సామాజికవర్గ ప్రజలను తెలంగాణ ఉద్యమాన్ని ఉద్రత స్థాయిలో నిర్వహించిన సమర్ధవంతమైన నాయకులు, ప్రజల హృదయాలను గెలుచుకున్నాడని మలికంటి వెంకన్న, సిద్దయ్య ,అనిల్ కుమార్లు అన్నారు. ఈశ్వరయ్యఆంధ్ర రాష్ట్ర కుమ్మర సంఘం స్థాపించి వ్యవస్థాపక ప్రధాన



కార్యదర్శిగా కుమ్మర్ల ఐక్యత కోసం ఎనలేని కృషి చేశాడు. ఆంధ్ర రాష్ట్ర సంఘంలో మొదటి ప్రధాన కార్యదర్శి, అఖిల భారత కుంభాకర్ సంఘం మొదటి ఉపాధ్యక్షుడిగా పనిచేసాడు. 1988లో జరిగిన మొదట ిప్రపంచ కుంబాకార్ సదస్సుకు ప్రతినిధిగా హాజరై మొదటి బిసి కమిషన్ కాకా కలేల్కర్, అనంత్ రామన్ కమిషన్, మండల్ కమిషన్‌కు కుమ్మరులు విద్య ఉపాధి సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న స్థితిని కమీషన్ దృష్టికి తెచ్చి కుమ్మరులను ఎంబిసిలుగా బిసిఎ గ్రూపులో చేర్చాలని ప్రాతినిధ్యం జరిపారని వారన్నారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి కుమ్మర ప్రజల ఆర్థిక, సామాజిక, విద్యా, వృత్తిపరమైన సమస్యలు పరిష్కారాలు కొరకు కృషి చేశారని, కుమ్మర కులస్థుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి నాట ముఖ్యమంత్రులు కాసు బ్రహ్మానందరెడ్డి ,పి.వినరసింహారావు, జలగంవెంగళరావు, టి.అంజయ్యలకు, నాటి గవర్నర్ శారదాముఖర్జీకి కుమ్మరి కుల వృత్తి దారులు కులస్థుల సమస్యలను ప్రాతినిధ్యం జరపడంలో ఈశ్వరయ్య ప్రధాన పాత్ర పోషించారణి వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ను రూపశిల్పి ఈశ్వరయ్య చేసిన ప్రతిపాదనయేయని ఈశ్వరయ్య కుమ్మరులకు వ్యక్తిగత, సమూహిక రుణాలు మంజూరు చేయించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారన్నారు. 1076 జీవో, మట్టి కుంటల నుండి ఉచితంగా మట్టి తీసుకునే జీవో, ప్రభుత్వం ద్వారా జారీ చేయించారణి, కుమ్మర కుల సమగ్ర అబివృద్ధికి పాటరీ ఫైనాన్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని జరిపిన ప్రాతినిధ్యం వల్లరాజశేఖరరెడ్డిముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఫెడరేషన్ ఏర్పాటుకు నాడు వీరు చేసిన కృషి ఫలితమే,కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ అనికుమ్మరజాతిప్రజలకుజాలిగామఈశ్వరయ్య చేసిన గొప్ప సేవలు నేటికీ స్ఫూర్తి దాయకగా మని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ కుమ్మర సంఘం ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ జాలిగామప్రవీణ్ ,డాక్టర్ వాసరవేని పరుశురాం ,రాష్ట్ర కోశాధికారి నమిలకొండ ప్రభాకర్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్ర పు త్రీమూర్తులు,ఎన్ శ్రీనివాస్ ,కే శంకర్, యువజన విభాగం కన్వీనర్ కే కృష్ణ , ఉపాధ్యక్షులు సరికొండ వెంకటేష్ జాలిగామ ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు హాజరై రెండు నిమిషాలు మోనం పాటించి ఈశ్వరయ్య ఆత్మ శాంతికి నివాళులు అర్పించారు.

# బడి బస్సులు భద్రంగా ఉంచండి...

**- సత్తుపల్లి ఎం.వి.ఐ శ్రీనివాసరావు...**

**- బస్సుల యాజమాన్యాలకు అవగాహన...**

**సత్తుపల్లి జనవరి 5 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ సమీపంలో పరిమితికి మించి విద్యార్థుల్ని ఎక్కించుకొని వెళ్తున్న ప్రైవేట్ స్కూలు బస్సు డ్రైవర్ మద్యం సేవించి అతివేగంగా నిరక్ష య్లంగానడుపుతూఇటీవలపెను ప్రమాదం నుంచి బయటపడటంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్ జేఎన్ శ్రీనివాసరావు అప్రమత్తమయ్యారు.విద్యార్థుల రక్షణే ధ్యేయంగా ఎప్పటికప్పుడు బడి బస్సులు భద్రంగా ఉంచాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే .ఎన్. శ్రీనివాసరావు ప్రైవేట్ బస్సు యజమానులకు సూచించారు. రోడ్డు భద్రత మహోత్సవాల్లో ( జనవరి 1 నుంచి 31 వరకు) భాగంగా సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి , కల్లూరు, ఏనుకూరు మండలాలకు చెందిన ప్రవేట్ విద్యాసంస్థల బస్సుల యాజమాన్యాల వారితో సమావేశం ఆయన నిర్వహించారు. బస్సుల పరిమితికి మించి విద్యార్థులనుఎక్కించుకోవద్దని ఆదేశించారు.కనీసం 5 సంవత్సరాలు అనుభవం, అర్హత గల వారిని స్కూల్ బస్సుడ్రైవర్గానియమించుకోవాలని సూచించారు.60 సంవత్సరాలు పైబడిన వారిని, మద్యం సేవించే అలవాటు ఉన్న వారిని బస్సు డ్రైవర్ గా



తొలగించాలని సూచించారు. అతివేగంగా , అజాగ్రత్తగా బస్సు నడిపే వారిపై చర్య తీసుకునేందుకు ప్రతి పాఠశాల బస్సు వెనుక ఆ స్కూల్ కరస్పాండెంట్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని శ్రీనివాస రావు ఆదేశించారు. పిల్లలను బస్సు ఎక్కించటం , దించటం, విషయంలో సహాయపడేందుకు ఒక సంరక్షకుడు ఉండాలని సూచించారు.లైట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వైపర్లు, అగ్ని ప్రమాద నివారణ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అత్యవసర ద్వారము పనిచేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రవేట్ స్కూల్ బాధ్యులు నాయుడు వెంకటేశ్వరావు ,పసుపులేటి నాగేశ్వరరావు, పలువురు హాజరైన వారిలో ఉన్నారు.నేడు డ్రైవర్లకు అవగాహన....సత్తుపల్లి ఎం వి ఐ పరిధిలోని డ్రైవర్లకు మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు జరుగుతుందని డ్రైవర్లకు కంటి పరీక్షలు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యాజమాన్యాల వారంతా తప్పనిసరిగా తమ డ్రైవర్లను ఈ కార్యక్రమానికి పంపవలసిందిగా ఎం వి ఐ శ్రీనివాసరావు సూచించారు.

# రాజకీయ పార్టీ నాయకులతో కమిషనర్ సమావేశం...

సత్తుపల్లి జనవరి 5 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను ఇటీవల ప్రశాంత వాతావరణంలో నిర్వహించగా త్వరలో మున్సిపాలిటీ ఎన్నికల కూడా నిర్వహించాలని ఎన్నికల కమిషన్ తలపెట్టడంతో ఈ మేరకు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే నరసింహం అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 23 వార్డు లకు గాను ఈనెల 1వ తేదీన ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించడం జరిగింది. పై 23 వార్డులో ప్రకటించిన మొసాయిదా ఓటర్ల జాబితాలోని అభ్యంతరాలు, కరప్షన్స్ ఏమైనా ఉంటే ఈనెల తొమ్మిదవ తేదీ లోపు తెలియజేయాలని ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులకు కమిషనర్ కే నరసింహం సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, బిఆర్ఎస్ నుండి మల్లూరు అంకమరాజు, తెలుగుదేశం పోట్రు రామారావు, సిపిఐ మాస్ లైన్ శరత్, పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరైయ్యారు.

# మున్సిపాలిటీలో ముసాయిదాపై అ ఖిలపక్షం ఆగ్రహం

కల్లూరు, జనవరి 05, ప్రభాతవార్త:



కల్లూరు లోని ఓటర్ల జాబితా ముసాయిదాపై అ ఖిలపక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. కల్లూరు లోని మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా ముసాయిదాపై అ ఖిలపక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో పలువురు రాజకీయ నాయకులు ముసాయిదాపై కమిషనర్ రామచంద్రరావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు 20 వార్డులు 18,864 కాగా అవి 23 పోలింగ్ కేంద్రాలు వార్డుల వారీగా విభజన ప్రక్రియలో తప్పులు తడకలు తోపాటు ఓట్లు డబల్ ఉండటం జరిగిందని వాటన్నిటినీ సవరించాలని అఖిలపక్ష నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ను డిమాండ్ చేశారు . ఒక వార్డులో ఓట్లు మరో వార్డులోకి మరో వార్డులో ఓట్లు ఇంకో వార్డులోకి వెళ్ళటంతో గజిబిజిగా ఓటర్ల జాబితా ఉందని ఇది ఎలా సాధ్యమని అంటూ కమిషనర్ను సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు , న్యాయవాది రావనరసింహారావు, బిఆర్ఎస్ లక్కినేని రఘు, నాయకులు తో పాటు పలు రాజకీయ ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో కూడా ఓటర్ల జాబితా తికమక గా ఈ ముసాయిదా ఎన్నికల్లో ముప్పు తిప్పలు పెట్టేటట్టుగా ఉందని ఓటర్లు ఇబ్బంది పడతారని కావున ఈ జాబితాను సవరించాలని డిమాండ్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు .అసెంబ్లీ పార్లమెంటు ఓటర్ల జాబితా వలె ఉండాలని కొన్ని ఓట్లు డబల్ ఉన్నాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షంలో పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మేనేజర్ నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి 20 వార్డులలో ఉన్న అధికార ప్రతిపక్ష వామపక్ష నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాలను సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి

## ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 5 (ప్రభాతవార్త):*

గ్రామాలను సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు.సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు నూతన సర్పంచ్ లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ అధికారులు,సర్పంచ్ లు కార్యాచరణను రూపొందించుకుని ముందుకు సాగాలని చెప్పారు. జిల్లా లోనే నేలకొండపల్లి మండలంను ఆదర్శంగా ఉండేలా పని చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని ఆయన చెప్పారు. అభివృద్ధిలో పోటీ పడేలా నూతన సర్పంచ్ లు అభివృద్ధి వైపు పరుగులు తీయాలన్నారు. సర్పంచ్ లు బాధ్యతలు, విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన చెప్పారు. పంచాయతీరాజ్ చట్టంకు లోబడి పాలన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపు

*నేలకొండపల్లి, జనవరి 5 (ప్రభాతవార్త):*

ఈనెల 18వ తేదీన ఖమ్మం నగరం నందు భారీ ఎత్తున నిర్వహించనున్న సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు అనంతు పుల్లయ్య అధ్యక్షతన సిపిఐ మండల కౌన్సిల్, పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ 100 ఏళ్ల చరిత్రలో ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమాలను నిర్వహించిన ఘనత సిపిఐ పార్టీదని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూములను పంచి 3500 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని చెప్పారు. ఈనెల 18న జరగబోయే బహిరంగ సభ పార్టీ భవిష్యత్తుకు పునాది లాంటిదని అన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా బహిరంగ స జరుగుతుందని చెప్పారు. ప్రతి గ్రామం నుంచి వందలాదిగా సిపిఐ పార్టీ శ్రేణులు తరలివచ్చే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వర్‌రావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళిని రాణి, తమ్మిశెట్టి మమత,బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్, ఎస్.కె సత్తార్, కాశబోయిన అయోధ్య, పోలంపల్లి నారాయణ,రావెల్ల కృష్ణ, భద్రాద్రి వెంకటేశ్వరరావు, యలగాల వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, మేకల పుల్లయ్య, కుంచం బిక్షం, చిలువేరు రేణుబాబు, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, చేన్నబోయిన మల్లయ్య, బానోతు బాలాజీ, మూడు శీను తదితరులు పాల్గొన్నారు.



# ఇంకెంత కాలం ఈ దుస్థితి..?

**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి..**

**అడ్డగోలుగా వాటర్ ట్యాంక్ నిర్వహణ**

**ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం..**

**హజ్జీరా హీరామాన్ తండా**

**పంచాయతీ పరిధి భగవాన్ తండాలో**

**ముళ్లపొదలతో దర్శనమిస్తున్న ట్యాంకు పరిసరాలు**

*కూసుమంచి, జనవరి 5 (ప్రభాతవార్త) :*

పంచాయతీలకు పాలకవర్గాలు లేక సుమారు 20నెలల కాలం పైనే అయింది. ఇటీవల కాలంలోనే ప్రభుత్వం స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించింది. గ్రామాలకు నూతన సర్పంచ్ లు పదవీప్రమాణ స్వీకారం చేశారు. కొన్ని గ్రామాలలో గెలిచిన సర్పంచ్ లు తమ గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో మిగిలిపోయిన పనులు, గ్రామంలో చేపట్టవలసిన పనులు పంచాయతీ కార్యదర్శుల నుంచి నివేదికలు తెప్పించుకుని పరిశీలన చేస్తున్నారు. వాటికి పరిష్కార మార్గం పాలకులకు విన్నవించి పరిష్కరించేందుకు సమాయత్తం అవతుంటే..కూసుమంచి మండలంలోని అజ్మీరా హీరామన్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని భగవాన్ తండాలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష ్యంతో తండా వాసులకు తాగునీరు అందించే వాటర్ ట్యాంకు నిర్వహణ దారుణంగా ఉందనిది తేటతెల్లం అవుతుంది.అస్తవ్యస్తంగా ట్యాంకు నిర్వహణ..ప్రతినెల మూడు సార్లు ట్యాంకు క్లీనింగ్ చేయాల్సి ఉంది. కానీ భగవాన్ తండా ట్యాంకు పరిసరాలు చూస్తే కనీసం పంచాయతీ కార్యదర్శికానీ, సిబ్బంది



కానీ ట్యాంకు వంక కన్నెత్తి కూడా చూడట్లేదనేది కళ్లకు కొట్టొచ్చినట్లుకనపడే సత్యంగా గోచరిస్తోంది. ట్యాంకు పరిసరాలు ముళ్లపొదలతో, పిచ్చితీగలతో అల్లుకుని పోయి ఉండడం, ట్యాంకు పైకి ఎక్కేందుకు ఏర్పాటు చేసిన మెట్లుకనిపించకుండా అల్లుకున్న తీరు పంచాయతీ కార్యదర్శికి పనికి నిదర్శనంగా కనిపిస్తుంది. ట్యాంకు కిందనే ఈ దుస్థితి ఉంటే ఇక ట్యాంకు లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది.అధికారుల పర్యవేక్షణ లోపం..మండలకేంద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాలలోనే పరిస్థితి ఇలా ఉంటే. .దూరప్రాంతాలలో ఉన్న గ్రామాలలో సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదంతా మండల అధికారుల పర్యవేక్షణ లేకనే గ్రామాలలో ఈ పరిస్థితి దాపురించిందని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇకనైనా మండల అధికారులు గ్రామాలలో కిందిస్థాయి సిబ్బందిపై నిరంతరం పర్యవేక్షణ చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

*నేలకొండపల్లి, జనవరి 5 (ప్రభాతవార్త):*

అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు వెల్లడించారు. సోమవారం రాయగూడెం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం నందు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయిన వేణు మాట్లాడుతూ పూర్వ విద్యను అందించే కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, గ్రామ నాయకులు నంబూరి రామారావు, బైరు లక్ష్మీనారాయణ, బోయిన బ్రహ్మం, కోసూరి పానకాలు, కాశంగి వీరబాబు, తీగ హనుమంతు, కొండలు, దేగల వేణు, ప్రభాకర్, నాగరాజు, లక్క రాముడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకోసం చర్యలు తీసుకోవాలి

**కలెక్టరేట్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేత**

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

*కూసుమంచి, జనవరి 5 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లానాయకులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, అడపాశివ, దామళ్ల కోటి



తదితరులతో కలిసి ఉపేందర్ రెడ్డి జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఆయన భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాదులు వేశారని, అలాంటి మహనీయుని కాంస్య విగ్రహం ఏర్పాటుకు తమకు అనుగుణమైన స్థలం కేటాయించి సహకరించాలని కోరారు. కూసుమంచి మండలకేంద్రంలో ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ వెంట ఉందని, అక్కడ పోలీస్ స్టేషన్ కు వచ్చే వాహనాల పార్కింగ్ వల్ల మరుగు ఏర్పడి మూత్ర విసర్జనకు కేంద్రంగా మారిందని, మహనీయుని వర్ధంతి, జయంతి, తదితర దినాలలో స్మరించుకుందామని వెళ్లేందుకు కనీసం దారికూడా ఉండడంలేదని వినతిలో పేర్కొన్నారు. ఈ కాంస్య విగ్రహం తమ సొంతనిధులతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వినతి పత్రం అందించినవారిలో గుండా ఉపేందర్ రెడ్డితో పాటు, మంద చంద్రశేఖర్ గౌడ్, అడపా శివ, దామళ్ల కోటి తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*నేలకొండపల్లి, జనవరి 5 (ప్రభాతవార్త):*

టీ.పి.టీ.ఎఫ్ సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీ ని సోమవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం నందు మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యం. యర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు, ఎస్.టి.ఓ యాలాద్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు, నేలకొండపల్లి మండల అధ్యక్షుడు గోవిందరావు, సంఘం నాయకులు సరిత, వాణిశ్రీ, రమాదేవి, రవి, గోవిందరెడ్డి, కోటేశ్వరరావు, చీనా, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ పథకాలు అందాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల సమస్యలు పరిష్కరించుట కొరకు, వ్యవసాయానికి



సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి ్ర, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏపీఓపవర్ వేణు, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, డి టి ఆర్ ఓ ఎఫ్ ర్ లక్ష్మీ ్రనారాయణ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ హేమంత్, వివిధ విభాగాలకు చెందిన విజయలక్ష్మి ్ర, భార్గవి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ దందా విద్యార్థులపై రూ.1500 వార్షికోత్సవ ఫీజు భారం!

## తల్లిదండ్రులు మోయలేని అధిక ఫీజుల దెబ్బ.. పిల్లల భవిష్యత్ పేరుతో దోచుకుంటున్న యాజమానులు!

## స్కూల్ ఫంక్షన్లు, యూనిఫామ్‌లు.. అన్నీ విద్యార్థుల జేబుల్లోనుంచే దండుకోవాలా?

## ఉన్నతాధికారులు ప్రైవేట్ స్కూళ్లకు వత్తాసు..

## ఫిర్యాదులు వచ్చినా కన్ను మూస్తున్నారా?

## విద్యార్థి సంఘాలు ఎక్కడికి పోయాయి?

## దోపిడీకి ఊడిగం చేస్తున్నాయా?

## టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఫైర్

**ఇల్లందు , జనవరి 5, ప్రభాతవార్త:**

ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపార దందాగా మార్చి, తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్నాయని ఆగ్రహావేశాలు




వ్యక్తమవుతున్నాయి. పిల్లల భవిష్యత్ పేరుతో ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయిస్తున్న తల్లిదండ్రులను టార్గెట్ చేసి, యాజమానులు ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. సంవత్సర ఫీజులు ఒకవైపు వసూలు చేస్తూనే, పుస్తకాలు, యూనిఫామ్‌లు, స్పోర్ట్స్ డ్రెస్‌లు వంటి వాటిని తమ సూచనల మేరకు కొనుగోలు చేయమని బలవంతం చేసి, కమిషన్లు లాక్కుంటున్నారని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మండిపడ్డారు. ఇటీవలి కాలంలో స్కూల్ యానువల్ ప్రోగ్రామ్‌లకు స్పెషల్ డ్రెస్‌లు పేరుతో కూడా ఇష్టారాజ్యంగా డబ్బులు దోచుకుంటున్నారని తల్లిదండ్రులు, రాజకీయ నాయకులు బహిరంగంగా మండిపడుతున్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై ఉన్నతాధికారులు కన్ను మూస్తున్నారని, ఫిర్యాదులు వచ్చినా యాజమాన్యాలకే వత్తాసు పలుకుతున్నారని విమర్శలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి దోపిడీలకు విద్యార్థి సంఘాలు గతంలో ఆందోళనలు, నిరసనలు చేసేవి.. కానీ నేడు అవి ఎక్కడికి పోయాయి? ఉనికి కూడా లేకుండా పోయాయా అంటూ సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణంలోని ఓ ప్రముఖ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థుల నుంచి రూ.1500 చొప్పున వసూలు చేయడంపై తల్లిదండ్రులు భగ్గుమంటున్నారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ముద్రగడ వంశీ మరింత ఘాటుగా స్పందించారు. ప్రైవేట్ స్కూళ్ల యానువల్ సెలబ్రేషన్‌లు స్కూల్ ప్రతిష్ట పెంచుకోవడానికే తప్ప విద్యార్థుల జేబులు దోచుకోవడానికి కాదని వంశీ ప్రశ్నించారు. వేలాది రూపాయల ఫీజులు వసూలు చేసి భారీ లాభాలు ఆర్జిస్తున్న యాజమానులు, తమ ఖర్చులను తాము భరించాలి.. విద్యార్థులపై భారం మోపడం దారుణమని ధ్వజమెత్తారు. ఈ దోపిడీ దందాపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# రేపు కేటీఆర్ ఖమ్మం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

## 1000 బైక్ ర్యాలీతో కేటీఆర్‌కు స్వాగతం - పువ్వాడ ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త :**

మాజీ మంత్రి, కార్మిక పక్షపాతి, పువ్వాడ అజయ్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం 7వ తేదీన ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఘన స్వాగతం పలకడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారుఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కేటీఆర్ బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎస్ఎన్ఆర్ - బీజీఎన్ఆర్ ఎలివేటెడ్ రోడ్డుపైకి చేరుకుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా సుమారు 1000 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలకాలని నిర్ణయించినట్లు మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివరాలను సోమవారం ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ గారు వివరించారు. ఈ సమావేశంలో బీఆర్టీయూ ఖమ్మం జిల్లా నాయకులు ఎండి వై పాషా, సత్తార్ పాల్గొని పువ్వాడ అజయ్ కుమార్ శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

# నిజాలను నిర్భయంగా రాసే దమ్మున్న పత్రిక వార్త

## క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, జనవరి 5 ప్రభాతవార్త:**



నిజాలను నిర్భయంగా రాస్తూ బాధితుల పక్షాన అండగా నిలుస్తున్న దమ్మున్న పత్రిక ఖివార్త పత్రికఖి అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రసంసించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్బి సీఐ శ్రీనివాస్ తో కలిసి 2026 నూతన సంవత్సర వార్తాపత్రిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి, జిల్లా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకొని అన్ని పత్రికల కంటే వేగంగా వార్తలను సేకరించి నిజనిర్ధారణ చేస్తూ అందరికీ అర్థమయ్యేలా కథనాలను ప్రచురిస్తూ సంచలనం సృష్టిస్తోందని అన్నారు. పాఠకులు సైతం వార్తాపత్రికను ఆదరిస్తున్నారని, నిరంతరం వార్తల సేకరణలో నిమగ్నమవుతున్న విలేకరులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, నాగేశ్వరరావు, శేఖర్, వినోద్ పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

*వైరా టౌన్ జనవరి 5 (ప్రభాతవార్త)*

సంక్రాంతి సంబరాలలో భాగంగా ధనుర్మాసంలో సోమవారం మంచి రోజు వాణి వివేకనంద విద్యాలయంలో బొమ్మల కొలువును ఘనంగా ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అనేక రకాల బొమ్మలను



తీసుకొని వచ్చి టీచర్స్ సహకారంతో సరస్వతి అమ్మవారి దగ్గర అద్భుతమైన రీతిలో బొమ్మలను పెట్టడం జరిగింది. ఈ సందర్భంగాపాఠశాలకరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మరియు వాణి మాట్లాడుతూ సంక్రాంతి పండగ విశిష్టతను తెలుపుతూ విద్యార్థులలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ ఈ యొక్క బొమ్మల కొలువును ఏర్పాటు చేయడం జరిగిందని. సరస్వతి అమ్మవారి ఆశీర్వాదాలతో విద్యార్థులందరికీ చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలని ఈ నూతన సంవత్సరంలో మా విద్యార్థులందరికీ మంచి జరగాలని వారు తెలియజేశారు. అనంతరం విద్యార్థులందరినీ పూలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత అలవర్చుకోవాలి

### ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఎన్.శ్రీనివాస్ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, సేవా కార్యక్రమాల ద్వారానే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఎన్.శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారంబోదులబండ గ్రామ నందు నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిభిరం ఘనంగా ప్రారంభించారు. ఏడు రోజుల పాటు జరిగే ఈ సేవా యజ్ఞాన్ని మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకు ముందు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో శ్రమదాన పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జునను పలువురు అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యం. యర్రయ్య, ఎంఈఓ బి.చలపతిరావు, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, ఉపసర్పంచ్ పొట్టపింజర స్వాతి, పంచాయతీ సెక్రటరీ సాహెబ్ అలీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ నిర్మల కుమారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ఎల్.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. శ్రీనివాసరావు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు బి.నాగేశ్వరరావు, వెంకన్న సూర్యప్రకాష్, లక్ష్మణ్, లైబ్రేరియన్ ఎం.గోపాలకృష్ణ, గ్రామ పెద్దలు, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.





## వైరా మున్సిపాలిటీ ఆరో వార్డులో ఇంటింటికి గోడ గడియారాలుపంపిణీ

*వైరా టౌన్ జనవరి 5 (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీ 06 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి



సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో వార్డు నందు ప్రతి గడపకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ లగడపాటి ప్రభాకర్, ఆరవ వార్డు మాజీ కౌన్సిలర్ లగడపాటి లక్ష్మీ ‍ ‍ ‍ ‍ ్మ రాజ్యం ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, డా. కాపా మురళీకృష్ణ, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, శ్యాంబాబు, యువ్వారి రామకృష్ణ, తోటకూర శ్రీకాంత్ (ఆర్టీసీ) తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులలో అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా బోధనను కొనసాగించండి

### జిల్లా ఆకాడమిక్ మానీటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి

*కామేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని వివిధ ప్ర భుత్వ పాఠశాలలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి సోమవారం సందర్శించారు. బాసిత్ నగర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రేపల్లెవాడ ప్రాథమిక పాఠశాల, సుక్కి తండా పాఠశాలలలో తరగతి గదులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఏఎంవో ప్రభాకర్ రెడ్డి మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపే తానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక పాఠశాలలలో అమలవుతున్న ఎవ్రి చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, విద్యార్థులలో పఠనాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారికి చదవడం అనేది లైఫ్ టై మ్ గిఫ్ట్ గా ఇవ్వాలని సూచించారు. అదే విధంగా అభ్యసన ఫలితాల సాధన దిశ గా ప్రయత్నం చేస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలిక లకు అందుబాటులోకి తేవాలని సూచిం చారు. ఈ క్రమంలో శుభ్రమైన పరిసరాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో కూడిన తరగతి గదులు, ఎక్స్పీరియన్స్ అనుభవం ఉన్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, డిజిటల్ టెక్నాలజీని ఇంటిగ్రేట్ చేస్తూ బోధన అభ్యసన ప్రక్రియలు నిర్వ హించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో అందుతున్న సౌకర్యాలయి న ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకా లు, ఉచిత నోట్ బుక్స్, మధ్యాహ్న బోజన పథకం, పుష్టి కోసం రాగి జావ, ప్రతీ వా రం మూడు గుడ్లు, ఆట పాటలతో కూడి న విద్యను గురించి ఆయా గ్రామాల ప్రజ లకు వివరిస్తూ, ప్రభుత్వ పాఠశాలలలో నమోదు పెంచాలని సూచించారు. ఈ పర్యటనలో సిఆర్పి సూరిబాబు, బాసిత్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఈర్య, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.





## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

*వైరా టౌన్ జనవరి 5 (ప్రభాతవార్త)*

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సాయిబాబా మందిరం లో వైరా లయన్స్ క్లబ్అధ్యక్షులు వై. బుచ్చి రామ రావు ఆధ్వర్యంలో ఫాస్ట్




డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ చేతుల మీదగా ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేద మహిళకు కుట్టు మిషన్ నుఅందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ రాయితీతో కూడిన కుట్టు మిషన్లను అనేక మందికి అందించామని, ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో ప్రతి గ్రామాల్లో యూరియా పంపిణీ

*వైరా టౌన్ జనవరి 5 (ప్రభాతవార్త)*

వైరా మండలం రూరల్ గ్రామాల్లో లింగనపాలెం, విప్పలమడక, గన్నవరం, గోవిందపురం గ్రామాల్లో యూరియా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా



తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వైరా మండల తహసీల్దార్లు సురేష్ ఎంపీడీఓ బి సక్రియ మరియు వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుష్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షి ంచారు. ఈ రోజున కూపన్స్ ద్వారా మండలంలో 1400 యూరియా బాగ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ తెలియజేసారు.. సరిపడనంత ఉన్నదని రైతులు కృత్రిమ కొరతను దయచేసి సృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరడం జరిగింది అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు మేడా హేమి మా చక్రపాణి ,రంగిశెట్టి కళావతి చంగళ పరశురాములు, కారుమంచి యేసు వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు వాసంతి, కీర్తి పంచాయతీ సెక్రటరిలు గ్రామ పాలన అధికారులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు వితరణ

### సర్పంచ్ కిరణ్ అందజేత

*కారేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:*

సింగరేణి మండల పరిధిలోని గంగారం తండాలో అనారోగ్యంతో మృతి చెందిన నునావత్ రంగమ్మ కుటుంబానికి గంగారం తండా సర్పంచ్ నునావత్ కిరణ్ నాయక్, పిఆర్ ఏఈ అశోక్ అండగా నిలిచారు. కుటుంబ అవసరాల కోసం ఐదు వేల రూపాయలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ నాయక్ మాట్లాడుతూ కీర్తిశేషులు నునావత్ మోతిలాల్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపడుతున్న తన కుమారుడు పంచాయతీరాజ్ ఏఈ అశోక్ కుమార్ ను అభినందించారు. అదేవిధంగా కష్టాల్లో ఉండే కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిలాల్, మంగ, శ్రీను, మంగీలాల్, దేశి లాల్, తదితరులు పాల్గొన్నారు

